



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 304 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 9 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-


# ఇష్టానుసారం ఏర్పాటు చేసే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలకు కళ్లెం



- హైకోర్టు ఆదేశాలతో చర్యలు
- ఇకపై ఏజెన్సీలకు లైసెన్సు తప్పనిసరి
- హోర్డింగ్‌ల పాలసీకి సవరణలు చేయనున్న ప్రభుత్వం
- హోర్డింగ్‌లు పెట్టే ప్రతి ఏజెన్సీ పుర, నగరపాలక సంస్థల నుంచి విధిగా లైసెన్సులు తీసుకోవాలి.
- అక్రమంగా, అభ్యంతరకరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసే హోర్డింగ్‌ల తొలగింపునకు ప్రత్యేక బృందాల ఏర్పాటు

**విశ్వం వాయిస్ న్యూస్ విజయవాడ**

నగరాలు, పట్టణాల్లో అనుమతులు తీసుకోకుండా ఇష్టానుసారం ఏర్పాటవుతున్న హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలకు ప్రభుత్వం కళ్లెం వేయనుంది. లైసెన్సులు తీసుకున్న సంస్థల ఆధ్వర్యంలోనే వాటిని ఏర్పాటు చేసేలా మార్గదర్శకాలు సిద్ధం చేస్తోంది. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లోనూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా హోర్డింగ్‌లు పెట్టకుండా పాలసీలో పలు సవరణలు చేయనుంది. ఇందుకోసం భాగస్వామ్య పక్షాల(ఏజెన్సీ)తో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ అధికారులు సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు సేకరిస్తున్నారు. అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలపై హైకోర్టు ఇటీవల అభ్యంతరం తెలిపింది. ఇలా అక్రమంగా ఏర్పాటు చేస్తున్నవాటిపై తీసుకున్న చర్యల గురించి తెలియజేయాలని ఆదేశించింది. దీంతో పురపాలకశాఖ - మిగతా2లో



# మతం దాచి పెళ్లి.. ఇకపై చెల్లదు

- 10ఏళ్ల జైలు శిక్ష- ప్రభుత్వం కీలక నిర్ణయం
- మత మార్పిళ్లపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- చట్ట వ్యతిరేక మత మార్పిడి 1-5 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ. లక్ష జరిమానా
- మతాన్ని దాచిపెట్టి వివాహం 3-10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 3 లక్షల జరిమానా, వివాహం చట్టరీత్యా చెల్లదు

5లో

# ట్రంప్‌కు మరో షాక్

## పుతిన్‌కు మోదీ ఆహ్వానం



- అమెరికా సుంకాల వేళ కీలక చర్చలు
- తాజా పరిణామాలపై ఇరువురు నాయకులు చర్చ
- రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయం
- ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిపై సమీక్ష
- 23వ భారత-రష్యా వార్షిక సదస్సుకు హాజరుకావాలని మోదీ ఆహ్వానం
- ఈ ఏడాది చివర్లో భారత్‌లో పర్యటించనున్న పుతిన్
- ఉక్రెయిన్‌తో సంబంధాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్‌కు విన్నపం

5లో



## నిర్ణీత ప్రక్రియ ప్రకారమే రక్షణ కొనుగోళ్లు

- అమెరికా నుంచి ఆయుధ కొనుగోళ్ల నిలిపివేత వార్తలపై కేంద్రం క్లారిటీ
- రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్‌పై ట్రంప్ ప్రభుత్వం అధిక సుంకాలు
- అమెరికాతో ఆయుధ కొనుగోళ్లు ఆగిపోయాయన్న వార్తలను ఖండించిన కేంద్రం
- వదంతులు అవాస్తవం, కల్పితమన్న రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు

5

# పులివెందులలో గెలుపు సాధించాలి




- ఏపీ రాజకీయాలను హీటెక్కిస్తున్న పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నిక
- 40 మంది కూటమి నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- జగన్ చేయని విధంగా పులివెందులను అభివృద్ది చేద్దామన్న చంద్రబాబు
- కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**విశ్వం వాయిస్ న్యూస్ విజయవాడ**

పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికను ఇటు అధికారంలోని కూటమి పార్టీలు, అటు వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. టీడీపీ అభ్యర్థిగా బీటెక్ రవి భార్య మారెడ్డి లతారెడ్డి, వైసీపీ అభ్యర్థిగా తుమ్మల హేమంత్ రెడ్డి ఎన్నికల బరిలోకి దిగారు. ఇరు పక్షాలకు చెందిన కీలక నేతలు పులివెందులలో మకాం వేసి హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలకు కీలక సూచన చేశారు. కూటమి నేతలంతా కలిసి ఒక సంకల్పంతో పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని చెప్పారు. పులివెందుల అభివృద్ధిపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి కూటమికి చెందిన 40 మంది నేతలతో చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు నేతలకు సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో పులివెందుల టీడీపీ ఇన్చార్జ్ బీటెక్ రవి, బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. గత టీడీపీ హయాంలోనే పులివెందులకు కృష్ణా జలాలు అందించి పంటలను కాపాడామని చంద్రబాబు తెలిపారు. ఇప్పుడు పులివెందుల జడ్పీటీసీని గెలుచుకురావాలని... జగన్ కూడా చేయని విధంగా పులివెందులను అభివృద్ధి చేద్దామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## ఎస్ఐఆర్ ఒక వ్యవస్థీకృత చోరీ



- ఇందుకోసం బీజేపీతో ఈసీ కుమ్మక్కువుతోంది
- ఎలక్షన్ కమిషన్‌పై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు
- ఓట్ల దొంగతనం కోసం బీజేపీతో కలిసి ఈసీ కుమ్మక్కు అయ్యింది
- 'మేము ఈసీ చేస్తున్న చోరీని పట్టుకున్నాము
- అది తెలుసు కాబట్టే ఈసీ బీహార్‌లో ఎస్ఐఆర్‌ను తీసుకువచ్చింది'

### పులివెందులలో ఓడిపోతామనే భయంతోనే

# వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్



- బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత
- మూడ్రోజులపాటు జరుగుతున్న దాడులన్నీ వైకాపా వారే చేసుకొని ఆ నెపాన్ని తెదేపాపై వేసి ఉంటారు
- పులివెందులలో వైకాపా నాయకులు ఓడిపోతారనే భయంతోనే ధర్నాలు, పోలీసులను బెదిరించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు

**విశ్వం వాయిస్ న్యూస్ విజయవాడ**

వైకాపా నాయకుల దౌర్జన్యాలు, బెదిరింపులు, ఘర్షణలు చూసి తన తండ్రి వైఎస్ వివేకా జయంతికి పులివెందులకు రావాలంటేనే సునీత భయపడుతోందని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత అన్నారు. వరసగా మూడ్రోజుల పాటు జరుగుతున్న దాడులన్నీ వైకాపా వారే చేసుకొని ఆ నెపాన్ని తెదేపాపై వేసి ఉంటారని సునీత ఆందోళన వ్యక్తం - మిగతా2లో

# వైసీపీకి, వైఎస్సార్‌కు సంబంధం లేదు

- ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హాట్ కామెంట్స్
- కూటమి ప్రభుత్వం వైసీపీపై కోపాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల మీద చూపిస్తుంది
- తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర
- చివరి క్షణం దాకా తన జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడు




**విశ్వం వాయిస్ న్యూస్ విజయవాడ**

ఏపీపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వైసీపీపై కోపాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల మీద చూపిస్తుందని ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడారు. అసలు వైసీపీకి, వైఎస్సార్‌కు ఏం సంబంధం అని నిలదీశారు. మహానేత వైసీపీ పేరు పెట్టినంత మాత్రాన ఏమైనా ఆయన వారి సొత్తా.. లేక - మిగతా2లో

# ఫ్యాన్ గూటికి వర్మ.. నిజమెంత?

కాకినాడ

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆ తరువాత అక్కడ టీడీపీ తరపున నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న వర్మ. తన సీటు పవన్ కల్యాణ్ కోసం త్యాగం చేయడమే కాదు.. దగ్గరుండి పవన్ కల్యాణ్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు వర్మ చేసిన కృషిని ఎవ్వరూ కదనలేరు. ఎందుకంటే పిఠాపురం నియోజకవర్గం వర్మతో అంతలా అనుబంధం కలిగి ఉంటుంది.పిఠాపురానికి రెండు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన వర్మ ఒకసారి స్వంతంత్ర్య అభ్యర్థిగా మరోసారి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి భారీ మెజార్టీతో విజయం సాధించారు. అలాంటి వర్మపై పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు కాకినాడ జిల్లా వ్యాప్తంగా సోషల్ మీడియాలో ఓ ప్రచారం జరుగుతోంది. ఆయన వైసీపీలోకి వెళ్తున్నారనే ప్రచారం జోరందుకుంది. కూటమిలో ప్రాధాన్యత ఇవ్వడం లేదనే అసంతృప్తితో వర్మ ఉన్నారని అందుకే పక్కచూపులు చూస్తున్నారని ఆ ప్రచారం సారాంశం.వర్మ టీడీపీకి వీరాభిమాని. చంద్రబాబు, లోకేష్ అంటే ఎంతో ఇష్టం. అలాంటి వర్మ పార్టీ మారడం అనేది ఫేక్ ప్రచారంగా చాలా మంది కొట్టిపారేస్తున్నారు. అయితే పవన్ కల్యాణ్‌ను గెలిపించడంలో వర్మ పాత్ర లేదని ఎవరూ కాదనలేని నిజం. ఆ తర్వాత కూటమి ఆయనకు ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వడం లేదనే విమర్శ ఉంది. ఆయనకు ఇస్తామన్న ఎమ్మెల్సీ పదవి ఇంతవరకు చర్చకు రాలేదు.



జనసేన నాయకులు ఆయనపై విమర్శలు చేయడం వంటి పరిణామాలు జరుగుతున్న ప్రచారం నిజమని నమ్మేవాళ్లు లేకపోలేదు.మాజీ ఎమ్మెల్యే, పిఠాపురం టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ వర్మ వైసీపీలో చేరుతున్నారన్న ఆరోపణలు గందరగోళానికి తెరలేపాయి. నిజంగానే వర్మ టీడీపీను వదిలి వైసీపీలో చేరుతున్నారా.. అనే చర్చ కూడా పిఠాపురం నియోజకవర్గంలోనే కాదు మొత్తం కాకినాడ జిల్లాలో సాగుతోంది. మొన్నటి ఎన్నికల్లో వర్మను కూటమి ప్రభుత్వం ఉపయోగించుకుని కరివేపాకులా తీసేస్తుందని, ఇస్తానన్న ఎమ్మెల్సీ పదవిని కూడా ఇవ్వలేదని, జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు వ్యాఖ్యలు ఇలా వర్మను పూర్తిగా అసంతృప్తిలోకి నెట్టాయని అంటున్నారు. ఈ కారణంతోనే ఆయన టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరుతున్నారని సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోంది.వర్మపై కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని పిఠాపురం టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. కావాలని ఆయన్ని రాజకీయంగా దెబ్బ తీసేందుకు ఇలాంటి ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని అంటున్నారు. విమర్శలతో ఆగకుండా పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో భారీగా తరలివచ్చిన వర్మ అభిమానులు, అనుచరులు సోషల్ మీడియా, యూట్యూబ్‌లో తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.వర్మ టిడిపికి రాజీనామా చేస్తున్నారని, వైసీపీలోకి చేరుతున్నారని వంటి కల్పిత వార్తలను ప్రచారం చేసి, ఆయన రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసేలా తప్పుడు వార్తలను ఇటీవల ప్రచారం చేశారు. పిఠాపురం టిడిపి నాయకులు ఈ తప్పుడు వార్తలను తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాలో ఆధారం లేని వార్తలను ప్రచారం చేసి, వర్మ వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేందుకు ప్రయత్నించిన వారిపై పోలీసులకు అందిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# వైజాగ్‌లో పేకాట క్వీన్స్

విశాఖపట్టణం

కాలం మారిపోయింది. ఎన్నో రకాల రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి. ముఖ్యంగా మానవ తప్పిదాలు పెరుగుతున్నాయి. జూదమాటలతో పాటు వ్యసనాల బారిన ఎక్కువ మంది పడుతున్నారు. అయితే ఇప్పుడు మహిళలు కూడా వ్యసనాల బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖపట్నంలో జూదం ఆడుతూ ఆరుగురు మహిళలు పోలీసులకు పట్టుబడటం విశేషం. ఇప్పటివరకు పురుషులే జూద మాటలు ఆడడం చూస్తుంటాం. కానీ ఇప్పుడు మహిళలు సైతం అనుసరించడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఓ భర్త, ఇంట్లో భార్య రోజూ బయటకు వెళ్లి రావడాన్ని గమనిస్తూ, పేకాట ఆడుతోందని అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మొదట్లో స్థానిక పోలీసు స్టేషన్లో అతని ఫిర్యాదును పట్టించుకోకపోయినా, పైఅధికారి స్థాయిలో చెప్పడంతో వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. చివరకు పోలీసుల దాడిలో అసలు గుట్టు వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన వారు ఎవరూ ఊహించని విధంగా మహిళలు కావటం, అంతా ఒకే ప్రాంతంలో కూర్చుని పేకాట ఆడుతుండటం స్థానికులను ఆశ్చర్యకితులను చేసింది. గుట్టు చప్పుడు కాకుండా? గుట్టు రట్టు విశాఖలోని ఒక నివాస భవనం పేకాట 'అడ్డా'గా మారింది. నిత్యం పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలు లలిత నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో రొటీన్‌గా జూదంలో మునిగిపోయారు. అయితే మామూలుగా ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తూ వస్తుండగా, భర్త తన భార్యపై పెట్టిన అనుమానం పోలీసులకు ఫిర్యాదుగా మారింది. టాస్క్ ఫోర్స్ రంగంలోకి.. ఆరుగురు మహిళలు అదుపులోకి భర్త ఫిర్యాదు తర్వాత నగరంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు సీక్రెట్‌గా సమాచారం సేకరించి, లలిత నగర్‌లో ఆ ఇంటిపై దాడి చేశారు. సరిగ్గా అందరూ ఆటలో ఉండగా.. పోలీసులు అక్కడికి చేరుకొని ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.22,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు, దర్యాప్తు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు ఆ మహిళల వివరాలు సేకరించి, స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అంతే కాకుండా, ఈ గృహం ఎవరిది? ఇలాంటివే ఇంకెన్ని ఉన్నాయన్న కోణంలో దర్యాప్తు



ప్రారంభించారు. పట్టుబడిన మహిళలు సంతానంతో ఉన్న గృహిణులు కావటం, ఆర్థిక అవసరాలు లేదా మోజు కారణంగా ఇలా జరిగిందా అన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇంటి తలుపులు మూసుకుని.. పేకాటలో మునిగిన రాణులు ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆ ప్రాంత ప్రజలలో ఆందోళన నెలకొంది. ఇక్కడ ఇలాంటి పనులు జరుగుతున్నాయనేది ఊహించలేదు.. గృహిణులు ఇలాంటివి చేస్తే పిల్లలకు ఏం బుద్ధి వస్తుంది? అంటూ కొంతమంది స్థానికులు మాట్లాడారు. ఇక పట్టుబడిన మహిళల కుటుంబ సభ్యులు మాత్రం మౌనమే వహిస్తున్నారు. ఆడవాళ్లు ఇలాంటివి చేస్తే కుటుంబం నాశనం అవుతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నం లలితా నగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో మహిళలు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నాలుగో పట్టణం పోలీసులు రంగంలోకి దిగారు. టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి 22వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది. అయితే ఈ మహిళలు తరచూ వారి ఇళ్లలో పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది. ఓ అజ్ఞాత వ్యక్తి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు రంగంలోకి దిగి అరెస్టు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.అయితే ఈ ఆరుగురు మహిళల్లో ఓ మహిళ భర్త గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఎటువంటి చర్యలు లేకపోవడంతో నేరుగా పోలీసు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయగా.. వారు యాక్షన్ లోకి దిగినట్లు సమాచారం. లలితా నగర్ ప్రాంతంలో ఒక భవనంలో మినీ పేకాట క్లబ్ నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అక్కడ నిత్యం మహిళలు కనిపిస్తుంటారు. గతంలో ఓసారి మహిళలు పేకాడుతూ పట్టుపడగా పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి విడిచి పెట్టారట. ఇప్పుడు నేరుగా కుటుంబ సభ్యుడే ఫిర్యాదు చేయడంతో.. నేరుగా పోలీసులు రంగంలోకి దిగారు. మహిళలను అరెస్టు చేశారు. అయితే పేకాట ఆడుతూ మహిళలు పట్టుబడడం విశాఖలో మాత్రం సంచలనంగా మారింది.

# డ్రోన్స్ సాయంతో ట్రాఫిక్ కంట్రోల్

విజయవాడ

విజయవాడ ట్రాఫిక్ పోలీస్ శాఖ టెక్నాలజీని వినియోగించడంలో మరో దశలోకి ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా నగర ట్రాఫిక్ విభాగానికి ఆధునిక పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన 14 డ్రోన్లు, 350 బ్యాటన్ లైట్లు, 720 పోలీస్ క్యాప్స్ అధికారికంగా అందజేశారు. తర్వాత 40 కొత్త ట్రాఫిక్ పాట్రోల్ వాహనాలకు పచ్చజెండా ఊపి సేవలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ గుప్తా మాట్లాడుతూ, విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, హెల్మెట్ డ్రైవ్స్, శాంతి భద్రతల పరిరక్షణలో అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ట్రాఫిక్ సిబ్బంది ఎండ, వర్షం, కాలుష్యానికి లోనై సమర్పణతో పనిచేస్తున్న తత్వాన్ని గుర్తించి, వారి సేవలను ప్రశంసించాల్సిందే అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత.. విజయవాడ పోలీసులు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, నేర నిరోధంలో, ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. ఆయన డ్రోన్ల పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. విజయవాడ నగరం ఇప్పటికే "ఆస్ట్రామ్" అనే ఎఆర్ ఆధారిత వ్యవస్థను విజయవంతంగా ప్రయోగించిందని, విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దాన్ని వినియోగించారని వివరించారు. ఈ విజయవంతమైన మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. విజయవాడ తరహా ఇతర నగరాల్లోనూ త్వరలో.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో కనీసం ఒక డ్రోన్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వీటిని నిఘా, రక్షణకోసం వినియోగిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు తెలిపారు. సీసీటీవీలు, డ్రోన్లు, ఇతర ఆధునిక పరికరాలను విరాళంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలు, నేరగాళ్లను వేగంగా గుర్తించగలుగుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖకు సంబంధించిన దృక్పథం మారిందని, ప్రజల భద్రతకు టెక్నాలజీ సహకారంతో మరింత సమర్థవంతంగా స్పందించగలుగుతున్నామని అధికారులు పేర్కొన్నారు. విజయవాడ తరహా మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ త్వరలో అమలు చేయనున్నట్టు తెలుస్తోంది.

## ఇష్టానుసారం ఏర్పాటు చేసే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలకు కళ్లెం

-మొదటిపేజీ తరువాయి

అధికారుల్లో చలనం వచ్చింది.

**విచ్చలవిడిగా హోర్డింగ్‌లు**

జీఎస్టీ చట్టం అమలులోకి వచ్చాక హోర్డింగ్‌లపై ప్రకటనల పన్ను వసూళ్లు నిలిచిపోయాయి. జీఎస్టీ చెల్లించాక మళ్లీ స్థానిక సంస్థలు పన్ను వసూలు చేయడంపై హోర్డింగ్‌లు పెట్టే పలు ఏజెన్సీలు కోర్టుకు వెళ్లాయి. అప్పటి నుంచి పురపాలక, నగరపాలక సంస్థలు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నాయి. విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం తదితర నగరాల్లో మాత్రం ఏటా రూ.150 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు పన్నులు వసూలు చేస్తున్నారు. ఇటీవల కొత్తగా అనేక ఏజెన్సీలు పుట్టుకొచ్చాయి. లైసెన్సులు తీసుకోకుండానే హోర్డింగ్‌లు విచ్చలవిడిగా పెడుతున్నాయి. కొందరికి రాజకీయ అండ ఉండటంతో వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అధికారులు వారి జోలికి వెళ్లలేదు.

**కొత్తగా తీసుకుంటున్న చర్యలు ఏమిటంటే :**

ప్రకటనల పాలసీలో పలు సవరణలు చేయనున్నారు.
ఏజెన్సీల నుంచి ఫీజులు వసూలు చేస్తారు.
హోర్డింగ్‌లు పెట్టే ప్రతి ఏజెన్సీ పుర, నగరపాలక సంస్థల నుంచి విధిగా లైసెన్సులు తీసుకోవాలి.
అక్రమంగా, అభ్యంతరకరమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసే హోర్డింగ్‌ల తొలగింపునకు ప్రత్యేక బృందాల ఏర్పాటు. కమిషనర్లు ఎప్పటికప్పుడు హోర్డింగ్‌లను తనిఖీ చేయాలి.
హైకోర్టు గతంలోనే ప్రశ్నించింది : ' హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, బోర్డుల ఏర్పాటుకు అనుమతిచ్చే విషయంలో నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థలు, స్థానిక సంస్థలకు మార్గదర్శనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా విధానాన్ని రూపొందించిందా? వర్షం, బలమైన గాలులు వీచినప్పుడు వాటి వల్ల ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అందులో పొందుపరిచారా? రాష్ట్రంలో అధికారికంగా ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులు, హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఎన్ని? అనధికారికంగా ఏర్పాటు చేసినవేన్ని, ఇలాంటి వాటిపై అందిన ఫిర్యాదులెన్ని, వాటిలో ఎన్నింటిని పరిష్కరించారు' అని హైకోర్టు గతంలోనే ప్రశ్నించిన సంగతి తెలిసింది. ఈ వివరాలతో నివేదిక ఇవ్వాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ ఉత్తర్వులిచ్చింది. అక్రమంగా ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్‌లు, బ్యానర్లను తొలగించడంలో అధికారులు విఫలమయ్యారంటూ డాక్టర్ అగరాల ఈశ్వర్‌రెడ్డి 2018లో హైకోర్టులో పిల్ వేశారు. ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం నగరాలు, పట్టణాలు ఉన్నది విచ్చలవిడిగా హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడానికి కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. వాటి వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వెల్లడించింది. వీటిని నియంత్రించాలని పేర్కొన్న సంగతి తెలిసిందే.

## పులివెందులలో ఓడిపోతామనే భయంతోనే వైసీపీ డైవర్షన్ పాలిటిక్స్

-మొదటిపేజీ తరువాయి

చేశారని చెప్పారు. దీన్ని బట్టే పులివెందులలో వైకాపా నేతల తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. "పులివెందులలో వైకాపా నాయకులు ఓడిపోతారనే భయంతోనే ధర్నాలు, పోలీసులను బెదిరించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. మేం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొంటాం. జగన్ రప్పా.. రప్పా అనే వ్యాఖ్యలు, వైకాపా నేతలు మాట్లాడుతున్న అసభ్యకరమైన మాటలు రాష్ట్ర ప్రజలంతా చూస్తున్నారు. సూపర్‌సిక్స్ పథకాలు, ఏడాది నుంచి పులివెందులలో ప్రశాంతతతో ఇక్కడి రెండు స్థానాలు తెదేపా గెలుచుకుంటుంది"అని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు.

## వైసీపీకి, వైఎస్సార్‌కు సంబంధం లేదు

-మొదటిపేజీ తరువాయి

పేటెంట్ రైటా అని షర్మిలా ప్రశ్నించారు. వైఎస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక గొప్ప ముఖ్యమంత్రి అని గుర్తు చేశారు. చివరి క్షణం దాకా తన జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడని కీర్తించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర అని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఈ దేశానికి దిశా నిర్దేశం వైఎస్సార్ అని పేర్కొన్నారు. ప్రజాక్షేమమే పరమావధిగా చివరి దాకా పరితపించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పుకొచ్చారు. ఇంతటి ప్రజాభిమానం కలిగిన గొప్పనాయకుడిని నీచ రాజకీయాలు చేసే వారితో కలిపి ఆపాదిస్తారా.. అని షర్మిలా మండిపడ్డారు.ఆయన విగ్రహాల మీద కక్ష రాజకీయాలు చేస్తారా అని ప్రశ్నించారు. నందిగామ గాంధీ సెంటర్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మహానేత వైఎస్సార్ మరణం తర్వాత నాటి ప్రభుత్వం అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని షర్మిలా గుర్తు చేశారు. వైఎస్సార్ విగ్రహం చుట్టూ వైసీపీ అక్రమంగా వేసుకున్న సెట్టింగులు తొలగించుకోమని సూచించారు. కానీ ఇదే సాకుగా చూపి వైఎస్సార్ విగ్రహాల మీద చేయివేస్తే.. చూస్తూ ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. వైసీపీకి వైఎస్సార్ విగ్రహాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తొలగించిన చోట వెంటనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని.. కూటమి ప్రభుత్వాన్ని షర్మిలా డిమాండ్ చేశారు.

## ఆ ఐదుగురిపైనే భారమంతా

విజయవాడ

వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా పోరాటాలకు సిద్ధమవుతున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న క్రమంలో.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధపడుతున్నారు. ప్రజల మధ్యకు వెళ్లేందుకు అన్ని రకాల సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో పార్టీలో మిగతా నాయకులను క్రియాశీలకం చేస్తున్నారు. అందులో భాగంగా యువతకు ప్రాధాన్యం ఇస్తూ కార్యవర్గాలను నియమిస్తున్నారు. కూటమి దూకుడుగా ఉన్న నేపథ్యంలో యువ నేతలకు అవకాశం ఇవ్వడం ద్వారా.. ధీటుగా ఎదుర్కొంటారని ఆలోచన చేస్తున్నారు. అందుకే యువజన విభాగాన్ని మరింత పటిష్టం చేశారు జగన్. యువజన విభాగానికి కొత్తగా ఐదుగురు యువనేతలను వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. ఈ మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది.

**కొత్తగా వర్కింగ్ ప్రెసిడెంట్లు..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్లు గా అన్నం రెడ్డి అదీప్ రాజు, కారుమూరి సునీల్ కుమార్, పేర్ని కిట్టు, భూమన అభినయ్ రెడ్డి, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి నియామకం అయ్యారు. వారికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలకు బాధ్యులుగా నిర్మించారు. ఆ జిల్లాల్లో పార్టీ బాధ్యతలను అధ్యక్షుడితో కలిసి పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన జక్కంపూడి రాజా కొనసాగుతున్నారు. ఈయన మాజీ ఎమ్మెల్యే కూడా.
అన్నం రెడ్డి అదీప్ రాజుకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి బాధ్యతలు అప్పగించారు.
కారుమూరి సునీల్ కుమార్ కు కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల బాధ్యతలు అప్పగించారు.
పేర్ని కిట్టుకు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల బాధ్యతలు ఇచ్చారు.
భూమన అభినయ రెడ్డికి ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల బాధ్యతలు ఇచ్చారు.
బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వైయస్సార్ కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల బాధ్యతలను కేటాయించారు

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 9 ఆగస్టు 2025

www.viswamvoice.com





## నవర శ్రీదేవి భూదేవి సమేతవెంకటేశ్వర స్వామి నూతన ఆలయానికి విగ్రహాల అందించండి

**టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసిన వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ**



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కాకినాడ రూరల్ టిడిపి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు ఆధ్వర్యంలో సామర్లకోట రూరల్ మండలం నవర గ్రామంలో నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి విగ్రహాలను అందించవలసిందిగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసిన గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధి నూకరాజు, రామదేవ సీతయ్య దొర, కేశవరపు సత్యనారాయణ, మేడిపోయిన వీర్రాజు, సిద్ధి సన్యాసిరావు తదితరులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వెంకటేశ్వర స్వామి నూతన విగ్రహాలు అందజేయ వలసిందిగా జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ ను కలిసి కోరడం జరిగిందని అన్నారు.

## జె.కొత్తూరు గ్రామ దేవత శ్రీ కనక దుర్గ అమ్మవారికి 5 లక్షల 50 వేల రూపాయల విలువైన బంగారు ఆభరణం బహుకరణ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ కనక దుర్గ అమ్మవారు శ్రావణ శుద్ధ వరలక్ష్మి వ్రతము సందర్భంగా అమ్మ వారికి సుమారు ఐదు లక్షల యాభై వేల రూపాయల విలువ గల బంగారు హారం (బంగారు ఆభరణం) బహుకరించారు. ఆలయ భక్తులు ఇచ్చినటువంటి బంగారు వస్తువులు అన్ని కలిపి బంగారు హారం శ్రావణ శుద్ధ వరలక్ష్మి వ్రతము రోజు అమ్మవారికి బహుకరించడం విశేషం. కోరిన కోరికలు సిద్ధించే అమ్మవారిగా ప్రసిద్ధి చెందిన జే కొత్తూరు దుర్గమ్మ అమ్మవారికి నిత్యం వందలాదిగా భక్తులు వచ్చి దర్శించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలు, ఆలయ చైర్మన్ మరియు ఆలయ కమిటి సభ్యులు, గుడి పాట దారులు, గ్రామ పెద్దలు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సేవా స్ఫూర్తితో ఆదిత్య వాలంటీర్ల సేవలు..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఎ.వి. అప్పారావు రోడ్ లో ఉన్న మహాలక్ష్మి దేవాలయంలో ఆదిత్య డిగ్రీ కళాశాల కు చెందిన ఎన్.ఎస్.ఎస్. మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు భక్తులకు తమ సహాయ సహకారాలు అందిస్తూ, వరుసలో భక్తులను పంపిస్తూ, వృద్ధులకు, బాలలకు చేయూత నిస్తూ తమ అమూల్యమైన సేవలు అందించి,ఆ లక్ష్మీదేవి యొక్క అనుగ్రహాన్ని సంపాదించారు. రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ జి .వి.ఎస్.నాగేశ్వరరావు ఉండగా , మరో పి. ఓ డాక్టర్ బి హెచ్ వి రమాదేవి సహకరించారు. ఈ కార్యక్రమం ఆలయ నిర్వాహ కులు పి అనంత కుమార్, పి శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, వై.సాయి రాంల అభ్యర్ధన మేరకు ఈ మహత్తర అవకాశం వచ్చిందని డాక్టర్ జి.వి.ఎస్. నాగేశ్వరావు చెప్పారు.ఈ కార్యక్రమంలో సుమ, యశస్విని, తదితర వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆధ్యాత్మిక సేవా స్ఫూర్తితో నున్న కళాశాల ఒక్క ఆదిత్య కళాశాల యేనని దీనికి ముఖ్య కారకులు డాక్టర్ జి .వి .ఎస్ నాగేశ్వరరావు, వారి సేవలు మరువలేమని ప్రిన్సిపాల్ సి హెచ్ ఫణి కుమార్, ఎస్. కె.ఎన్.రెహమాన్, రామకృష్ణ చంద్రశేఖర్ లు మిగిలిన పి. ఓ శిరీష పోలుకొండ సాయిలకు, వాలంటీర్లకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు డా. జి. వి. ఎస్.నాగేశ్వరరావు బృందానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.





## హిందూ జనశక్తి జిల్లా అధ్యక్షులు బోధ శివభద్రరావు ఘనంగా సత్కరించిన కొత్తూరు దుర్గమ్మ ఆలయ కమిటీ





**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె కొత్తూరు శివారు వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద హిందూ జనశక్తి కాకినాడ జిల్లా అధ్యక్షులు బోధ శివభద్రరావును ఆలయ కమిటీ చైర్మన్ నకిరేడ్డి శివ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులందరూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శివ మాట్లాడుతూ సనాతన ధర్మం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న బోధ శివభద్రరావు శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని అమ్మవారి ఆలయం ఆవరణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించుకున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు హిందూ ధర్మాన్ని ఆచరించి సన్మార్గంలో నడిచే విధంగా హిందూ గ్రంధాలు సూచిస్తున్నాయని వారు అన్నారు. అనంతరం కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శివ భద్రరావు. 50 సంవత్సరాల చరిత్ర కలిగిన మహిమగల అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ సన్మానం అందుకోవడం నా పూర్వజన్మ సుకృతమని శివ భద్ర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో మోటూరు వెంకన్న, బద్ది సురేష్, దంట కామరాజు, అడపా తాతాజీ, మరిసే కృష్ణ, గంప విష్ణు మహేష్, ఆలయ అర్చకులు సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడిపై చేసిన దాడిని ఖండించిన తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్



**కాకినాడ, విశ్వంవాయిస్:** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ కలియుగ వేంకటేశ్వర స్వామి కొలువైన పవిత్రమైన తిరుమల తిరుపతిలో, భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో వైసీపీ అనుచరులు ఒక దళిత యువకుడిపై జరిపిన క్రూరమైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఈ ఘటన దళిత సమాజంపై వైసీపీ నాయకత్వం చూపిస్తున్న దమనకాండకు నిదర్శనం అన్నారు. తిరుపతిలో భూమన కుమారుడు అభియన్ రెడ్డి కార్యాలయంలో వైసీపీ రౌడీలు ఒక దళిత యువకుడిని బంధించి, స్పృహ కోల్పోయే వరకు దారుణంగా కొట్టారు. ఈ ఘటనను వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ బాధితులను మరింత భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఇలాంటి ఘటనలు పుణ్యక్షేత్రమైన తిరుపతిని అపవిత్రం చేయడమే కాకుండా, భూమన కరుణాకర్ రెడ్డి రౌడీయిజం సమాజంలో భయాందోళనలు సృష్టిస్తున్న స్పష్టమైన ఆధారం.తెల్లారితే రౌడీయిజం చేయడం, తర్వాత ప్రెస్‌మీట్లు పెట్టి శుద్ధపూస స్టేట్‌మెంట్‌లు ఇవ్వడం ఇదే భూమన నైజం. తిరుమల పవిత్రతను దెబ్బతీసే కుట్ర నిత్యం కొనసాగుతుంది. వైసీపీ ఒక దళిత వ్యతిరేక పార్టీ. అధికారంలో ఉన్నప్పుడు కూడా దళితులపై దమనకాండ కొనసాగించారు. అధికారం కోల్పోయిన తర్వాత కూడా అదే తీరు కొనసాగిస్తున్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. భూమన లాంటి వారి రౌడీయిజం, అక్రమాలను సహించే ప్రసక్తే లేదు.కూటమి ప్రభుత్వం ఎవరినీ వదిలిపెట్టదు. న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటుంది. తిరుమల పవిత్రతను కాపాడడంలో, సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పడంలో అన్ని విధాలా కృషి చేస్తుంది.ఈ కిరాతకానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని జ్యోతుల నవీన్ కుమార్ కాకినాడ జిల్లా అధ్యక్షులు, జిల్లా తెలుగు దేశం పార్టీ మీడియా సమావేశం లో తెలిపారు.

## శ్యామ్ కు"చేయూత రవి అభినందనలు





**కాకినాడ విశ్వం వాయిస్:** ఇటీవల విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో 75 శాతం పైగా శ్యామ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు ఉత్తీర్ణులు కావడంతో శ్యామ్ ఇనిస్టిట్యూషన్స్ కొత్త రికార్డ్ సృష్టించిందని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ అన్నారు . శ్యామ్ ఇన్స్టిట్యూట్ లో అధినేత శ్యామ్ ను ప్రత్యేకంగా శాలువా కప్పి ప్రశంసించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఎన్నో వేల కుటుంబాలకు జీవనోపాధి కల్పించడంలో శ్యామ్ చూపిస్తున్న శ్రద్ధ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో అత్యధికంగా ఉత్తీర్ణత పొందడం తద్వారా కాకినాడ జిల్లాకు రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. శ్యామ్ మాట్లాడుతూ సివిల్ విభాగంలో 2590 ఏపీఎస్పీ కానిస్టేబుల్స్ విభాగంలో 2083 మంది శ్యామ్ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అన్నారు. మొత్తం6014 మంది విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణత సాధించారని అందులో 4673 మంది విద్యార్థులు శ్యామ్ ఇన్స్టిట్యూట్ చెందినవారు కావడం గర్వకారణమని శ్యామ్ అన్నారు. ఉత్తమ విద్యా బోధనను సద్వినియోగం చేసుకుంటూ ఎంతోమంది విద్యార్థులు తమ తమ లక్ష్యాలను చేరుకోవడంలో సఫలీకృతమయ్యారని కొనియాడారు. సబ్ ఇన్స్పెక్టర్ మరియు పోలీస్ కానిస్టేబుల్ లకు చెందిన నూతన బ్యాచులను ఈ నెల 11 నుండి ప్రారంభిస్తున్నట్లు శ్యామ్ ప్రకటించారు .సమాజానికి రక్షణ కల్పించే వ్యక్తుల అభ్యున్నతి కోసం తమ సంస్థ మరిన్ని క్వాలిటీ ఎడ్యుకేషన్ను బోధిస్తామని శ్యామ్ అన్నారు .రెండు తెలుగు రాష్ట్రాలలో శ్యామ్ విద్యార్థులు ఉన్నత స్థానంలోనూ మరియు మార్గదర్శకులుగా ఉన్నారని తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి మంత్రి సుభాష్ అండ

**ఇల్లు లేని కుటుంబానికి గూడు కల్పనకు శ్రీకారం**



**విశ్వంవాయిస్ న్యూస్ కాజులూరు** ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం, ఆపద అంటే ఆదుకోవడం ఆయనకి అలవాటు. వివరాల్లోకి వెళితే కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామం తోట కాలనీకి చెందిన సుందరపల్లి జ్యోతి తన ఇద్దరు కుమార్తెలు సుందరపల్లి సత్య, అనూషలతో నిలవడానికి గూడు లేక చిన్న ప్లాస్టిక్ డేరా కట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ఎండకు వానకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జ్యోతి భర్త శేషారావు ఇటీవల కాలంలో బలవన్మరణం పొందారు. కుటుంబాన్ని పోషించే ఇంటి పెద్దదిక్కుని కోల్పోవడంతో కుదేలయ్యారు.

**మంత్రి సుభాష్ హామీ :**

కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి ఆనిరుపేద కుటుంబం తారసపడింది. స్థానికుల ద్వారా ఆమె కష్టాలు విన్న మంత్రి సుభాష్ చలించిపోయారు. వెంటనే స్పందించిన మంత్రి ఆ పేద మహిళలకు త్వరలోనే ఇల్లు నిర్మిస్తానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఇరువురు కుమార్తెలకు ఉపాధి అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతానికి 50వేల రూపాయలు నగదును శంకుస్థాపన అనంతరం కుటుంబానికి అందజేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే క్రమంలో శుక్రవారం మంత్రి సుభాష్ గొల్లపాలెం వెళ్లి నూతన గృహ నిర్మాణానికి సొంత నిధులతో భూమి పూజ చేశారు. కుటుంబసభ్యులకు నూతన వస్త్రాలు అందజేసారు. ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకూ వారిని అద్దె గృహంలో ఉంచి నెలవారి అద్దె తానే చెల్లిస్తానన్నారు. మాట ఇచ్చిన వెంటనే గృహ నిర్మాణానికి వేగవంతంగా భూమి పూజ చేయడంతో ఆ కుటుంభీకులు ఆనంద భాష్పాలతో మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సుభాష్ మరొక్కసారి తన సేవాగుణాన్ని చాటుకున్నారని నాయకులు అభినందించారు.

## ఆగస్టు 15న గోకవరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రారంభించేందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఆగస్టు 15న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తున్నారు. అందులో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం గోకవరం డిపో నుండి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభించేందుకు గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సుచరిత మార్గరెట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే నెహ్రూ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూసూపర్ సిక్స్' హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ వసతి 'స్త్రీ శక్తి' పేరుతో ఈనెల 15వ తేదీ నుంచి అమల్లోకి వస్తోంది. ఆ రోజు నుంచి మహిళలు ఐదు రకాల బస్సుల్లో రాష్ట్రమంతా ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. అని అన్నారు. 'మన రాష్ట్రానికి చెందిన మహిళలు, విద్యార్థినులు, ట్రాన్స్‌జెండర్లు.. ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డును చూపించి.. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. అయితే నాన్‌స్టాప్ అంతర్రాష్ట్ర సర్వీసులు, ఇతర కేటగిరీ బస్సులకు, కాంట్రాక్ట్ క్యారేజ్ సర్వీసులు, చార్టెడ్ సర్వీసులు, ప్యాకేజీ టూర్లకు ఇది వర్తించదు. అని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్.. ఏ. అప్పారావు, ఎస్ ఎమ్ రావు ఎడిసి, కార్మిక పరిషత్ యూనియన్ నాయకులు. వీరభద్రరావు.జంగేటి ,పదిలం శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ పూలపర్తి బుజ్జి, దొర తదితరులు పాల్గొన్నారు

## కే గోపాలపురంలో గిరిజనుల శిథిలావస్థలో ఉన్న గృహాల స్థానంలో మోడల్ ఇల్లు నిర్మాణం

**పి4 పథకంలో నిర్మించేందుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్ణయం**



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** గండేపల్లి మండలం కే గోపాలపురం గ్రామంలో 1985లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గిరిజనులకు ఐదు సెంట్లు స్థలం 3000 నగదు ఇచ్చి పెంకుల ఇల్లు నిర్మాణం చేయడం జరిగింది. 40 సంవత్సరాలు పూర్తి అవ్వడంతో ఇల్లు శిధిలావస్థకు చేరుకున్నాయి. కే గోపాలపురం గ్రామం నుంచి గిరిజనులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కలిసి విషయం తెలియజేశారు. ఆయన శుక్రవారం కే గోపాలపురం గ్రామంలో శిధిలావస్థలో ఉన్న ఇల్లు స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇల్లను ప్రభుత్వం పి 4 పథకం లో ఇనప రేకులతో మోడల్ గృహాలుగా నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నానని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, కే గోపాలపురం మాజీ సర్పంచ్ అవసరాల బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## 952వ రోజు అభాగ్యులకు అన్నదానం

**తాళ్లరేవు,విశ్వంవాయిస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలంలోని తాళ్ళరేవు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అభాగ్యులకు అన్నదానం కార్యక్రమం ద్వారా భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు తాళ్ళరేవు రీజియన్ చైర్ పర్సన్ బిళ్ళకుర్తి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సోమవారం నాటికి 952 రోజులునుండి నిరంతరాయంగా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం దాతలు ఏర్పాటుచేసిన భోజనాలను మండలంలోని పలువురు అభాగ్యులకు అందజేశారు. చాలా రోజులుగా లయన్స్ క్లబ్ చేస్తున్న ఈ సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో దాతలు మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# ఎడిటర్ వాయిస్

## పుస్తక పఠనమే మధో వికాస సాధనం

పుస్తకం విజ్ఞాన భాండాగారం. పుస్తకం హస్తభూషనమే కాదు మస్తిష్క వికాస సాధనం. సరస్వతి కొలువైన దేవాలయం గ్రంధాలయమే. విజ్ఞాన సమపార్జనకు మూల సూత్రం పుస్తక పఠనం. జ్ఞాన వితరణ మాధ్యమం పుస్తకమే. పుస్తకాన్ని నమ్మిన వాడు మహాజ్ఞాని అవుతాడు. పుస్తకాన్ని, గ్రంధాలయాన్ని వ్యతిరేకించిన వాడు అపర అజ్ఞాని. ఒక పుస్తకం వేల మెదళ్లను వెలిగించే జ్ఞానదీపం. పుస్తకాలు కొలువుదీరి సరస్వతీ నిలయాలు గ్రంథాలయం మాత్రమే. గ్రంధాలయ దర్శనంతో మనో విస్తృతి విస్తరిస్తుంది. పుస్తక పఠన ప్రాధాన్యాన్ని గుర్తించిన ప్రతి ఏట 09 ఆగష్టు నుంచి ప్రపంచవ్యాప్తంగా "జాతీయ పుస్తక ప్రియుల దినోత్సవం (నేషనల్ బుక్ లవర్స్ డే)"ను నిర్వహించుట ఆనవాయితీగా మారింది. జాతీయ పుస్తక ప్రియుల దినోత్సవం-2025 ఇతివృత్తంగా "మీ మార్గంలో చదవండి (రీడ్ యువర్ వే)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. డిజిటల్ అంతర్జాల వలలో విశ్వమే కుగ్రామం అయ్యింది. అరచేతిలో స్మార్ట్ వైకుంఠం తిష్ట వేసింది. గూగులమ్మ ఒడిలో పుస్తకాలు దాక్కుంటున్నాయి. బుక్ కల్చర్ మాయమై లుక్ కల్చర్ ప్రత్యక్షం అవుతున్నది. గ్రంధాలయాలు అనాధలు అయిపోతున్నాయి. పుస్తకాలు నిరాదరణతో చిన్నబోతున్నాయి. చందమామ కథలు, బాలమిత్ర చతురతలు అంతరించాయి. బామ్మ ఒడికి దూరమై గూగులమ్మ పంచన చేరుతున్నారు యువత. పిల్లలతో పాటు పెద్దలు సహితం పుస్తకపఠనాన్ని త్యాగం చేసి చరవాణి/ల్యాప్‌టాప్/ట్యాబ్‌లతో స్నేహం చేస్తున్న విచిత్ర ఏఐ యుగం నడుస్తున్నది. విశ్వ మానవాళిని పుస్చక పఠనం వైపు ఆకర్షించడానికి, గ్రంధాలయాల ప్రాధాన్యాలను ఏకరువు పెట్టడానికి జాతీయ పుస్తక ప్రియుల దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం సముచితంగా ఉన్నది. ఈ దినోత్సవంలో భాగంగా పుస్తక ప్రియులను సన్మానించడం, పుస్తక పఠన ప్రయోజనాలు, రచయితలను గుర్తించడం, పుస్తక పఠనాన్ని నమ్మి ఉన్నత స్థితులకు ఎదిగిన మేధావులను సన్మానించుకోవడం, పుస్తక పఠనమే ప్రధాన అంశంగా విద్యాలయాల్లో పోటీలను నిర్వహించడం, పుస్తకాల విక్రయశాలల సందర్శన, పుస్తక ప్రదర్శనల నిర్వహణ, పుస్తకాలు కొని వ్యక్తిగత లైబ్రరీలను నెలకొల్పడం, పిల్లలచేత నీతి కథల పుస్తకాలను చదివించడం, పఠనాసక్తి కలిగిన యువతకు ప్రోత్సాహకాలు బహిష్కరించడం లాంటి పలు కార్యక్రమాలను ఈ దినోత్సవ వేదికగా నిర్వహించవచ్చు. ఒకసారి పుస్తక పఠన సాగర ఈతను ప్రారంభిస్తే, విషయ పరిజ్ఞాన తీరాలకు చేరుతూ విజేతలుగా నిలవడానికి ప్రయత్నించాలి. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్ పెంచగల ఇతర పుస్తకాలు, మ్యాగజీన్స్, పత్రికలు నిత్యం చదవడం అలవాటు చేసుకోవాలి. పుస్తకాన్ని చదివిన వారిని జ్ఞాన సరస్వతి దీవిస్తూ, ఉజ్వల భవిష్యత్తు, సమాజ గుర్తింపులను అందజేస్తుంది. పుస్క పఠన అభిరుచితో ఓపిక, జ్ఞాన సంపన్నత, ఏకాగ్రత, విద్యావంతులుగా ఎదగడం, మేధో వికాసం ఫలించడం సహజంగానే జరుగుతుంది. పుస్తక పఠనం మెదడుకు వ్యాయామంగా పని చేసి చురుకుగా మార్చుతుంది. పుస్తక ఫలవంతమైన ఓ ఉత్సవంగా వర్ధిల్లుతుంది. పఠనం భారం కాదు, పరమానంద భరితం. పుస్తకాలను ప్రేమించిన వారిని ప్రపంచం అక్కున చేర్చుకుంటుంది. పుసేతక పఠనాన్ని బాల్యం నుంచే అలవాటు చేయాలని తల్లితండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించాలి. కత్తిని పదును చేయడానికి ఆకురాయి కావాలి. మెదడు



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్



గుమ్మడికాయ దొంగలెవరంటే భుజాలు తడుముకుంటున్న వైనం

నాలుగో స్తంభమైన మీడియాను దూషిస్తూ ఎదురుదాడి

నకిలీ సేవా సంస్థల బండారం బట్టబయలు

స్పష్టమైన ఆధారాలతో త్వరలో "సేవా సంస్థల డొల్లతనం" పై ప్రత్యేక కథనం"

# నిగ్గు తేలనున్న నిజమైన సేవ

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్**

ఆగస్టు 07వ తేది గురువారం విశ్వం వాయిస్ తెలుగు దినపత్రిక ద్వారా ప్రచురితమైన "మాధవ సేవ పేరుతో మరో దోవ" అను ప్రత్యేక కథనం ద్వారా మండలంలో జరుగుతున్న విదేశీ నిధుల దోపిడీ వాటి ప్రభావం గూర్చి వివరంగా తెలియజేసిన విషయం పాఠకులకు విధితమే. కాగా ఆ కథనం ద్వారా వచ్చిన మిశ్రమ స్పందన మరింత ఆసక్తికరంగా మారింది. గుమ్మడికాయ దొంగలు అంటే భుజాలు తడుముకుంటూ, ఫోన్ ద్వారా మాటలతో దాడి చేస్తూ రెచ్చగొడుతూ, ప్రశ్నిస్తున్న ప్రజాస్వామ్య వ్యవస్థ అమలులో నాలుగో స్తంభం గా ఉన్న మీడియా గొంతు నొక్కే పరిస్థితి ఒక వైపు ఏర్పడగా, స్వచ్ఛంద సేవా సంస్థల పేరుతో విదేశీ నిధులు స్వాహా చేస్తున్న వారి చేతిలో, బొమ్మల మాదిరి వాడబడి, ఇబ్బందులు పడి, బాధితులుగా మిగిలిపోయిన వారు ఇచ్చిన స్పందన, లభించిన ఆధారాలు, ప్రత్యక్ష సాక్ష్యాలు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఈ కథనం పై అధికారులను వివరణ కోరగా, వారు స్పందించి కొద్ది రోజుల్లోనే మండల వ్యాప్తంగా ఉన్న స్వచ్ఛంద సేవా సంస్థల వివరాలు, వాటి ఆడిట్లను గూర్చి పరిశీలిస్తామని, స్వచ్ఛంద సేవా సంస్థ యొక్క రిజిస్ట్రేషన్ నెంబర్ ద్వారా వారి సంస్థ నుండి జరిగిన లావాదేవీలను గుర్తిస్తామన్నారు, ఈ లావాదేవీలలో అవకతవకలు కనబడినా, లేక సొంత ఆడిటర్ల ద్వారా తప్పుడు లెక్కలు చూపించినట్లు నిరూపించబడినా, ఆయా స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధుల పై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఏది ఏమైనప్పటికీ విశ్వం వాయిస్ తెలుగు దినపత్రిక ద్వారా ప్రచురితమైన కథనం పట్ల స్పందించి తమ అనుభవాలు అభిప్రాయాలను తెలియజేసి తప్పుడు స్వచ్ఛంద సేవా సంస్థలను గుర్తించడానికి సహాయపడిన బాధితులకు మా ప్రత్యేక అభినందనలు. నకిలీ స్వచ్ఛంద సేవా సంస్థల డొల్లతనం పై ఆధారాలతో కూడిన మరొక ప్రత్యేక కథనం త్వరలో మన విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో ప్రత్యేక కథనం గా తెలుసుకుందాం..

# ఆదివాసీ తెగల హక్కులు కాపాడలేమా !


ఆధునిక జనజీవన స్రవంతికి బహు దూరంగా అడవుల్లో నివాసం ఉంటున్న ప్రజలను ఆదివాసులు లేదా స్వదేశీ తెగలు అని పిలుస్తారు. భారత రాజ్యాంగంలోని షెడ్యూల్ ప్రకారం దేశవ్యాప్తంగా 705 ఆదివాసీ తెగలు ఉన్నట్లు అధికారికంగా గుర్తించి వారిని షెడ్యూల్డ్ తెగల లేదా ఎస్టీ వర్గంగా తెలియజేశారు. వీటికి తోడుగా అనేక గుర్తింపు కొరవడిన జాతులను కూడా ఎస్టీ జాబితాలో చేర్చారు. భారతదేశంలో దాదాపు 104 మిలియన్ల స్వదేశీ ప్రజలు లేదా గిరిజన ఆదివాసీలు ఉన్నారని, దేశ జనాభాలో వీరి సంఖ్య 9 శాతం ఉందని అంచనా వేశారు. మన దేశంలో ఈశాన్య రాష్ట్రాలు, రాజస్థాన్ నుంచి పశ్చిమ బెంగాల్ వరకు విస్తరించి అధిక సంఖ్యలో జీవిస్తున్నారు. ఇలాంటి స్వదేశీ తెగలు నేటికీ డిజిటల్ వెలుగులకు దూరంగా దుర్భర బతుకులను గడుతుపున్నారు. వీరికి విద్య, క్రీడలు, ఆరోగ్యం, సంస్కృతులు, హక్కులు, జీవనశైలి, పర్యావరణం, ఆర్థికాభివృద్ధి, సామాజిక చేతన లాంటివి అందించాల్సిన బాధ్యత మన ప్రభుత్వాలదని తెలుసుకోవాలి. ఆదివాసీల భాషలు, మత విశ్వాసాలు, పండుగలు, ఆహార అలవాట్లు, నృత్యాలు, సంగీతం, పితృస్వామ్య రీతులు లాంటి విలక్షణతలే మన దేశ అపురూప ఆస్తులుగా కాపాడుకోవలసిన అవసరం ఏర్పడింది. ప్రపంచ ఆదివాసీల్లో 70 శాతం వరకు ఆసియా, పసిపిక్ ప్రాంతాల్లో, 16.3 శాతం ఆఫ్రికాలో, 11.5 శాతం లాటిన్ అమెరికా/కరేబియన్ ప్రాంతాల్లో, 1.6 శాతం ఉత్తర అమెరికాలో, 0.1 శాతం యూరప్‌లో ఉన్నారని గణాంకాలు తెలుపుతున్నారు. 1994లో ఐరాస ఏకగ్రీవ తీర్మానం ప్రకారం ప్రతి ఏట 09 ఆగష్టు రోజున ఐరాస సభ్య దేశాలు "ప్రపంచ ఆదివాసీ/స్వదేశీ తెగల అంతర్జాతీయ దినం(ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది వరల్డ్స్ ఇండిజీనస్ పీపుల్)" పాటించడం కొనసాగుతున్నది. ఆదివాసీ దినం - 2025 ఇతివృత్తంగా "స్వదేశీ జాతులు- ఏఐ : హక్కుల రక్షణ, భవిష్యత్తు నిర్మాణం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. ఆదివాసీ జనుల హక్కులను కాపాడడం, వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేయడం, వారి జీవితాల్లో డిజిటల్ వెలుగులు చూడడం లాంటి లక్ష్యాలను



సుసాధ్యం చేయడానికి ఈ వేదికలను ఉపయోగిస్తారు. స్వదేశీ లేదా ఆదివాసీ తెగల మానవ హక్కులు, భాష, యాస, ఆచారాలు, కళలు, జీవనశైలి, సంస్కృతులను కాపాడడానికి సంబంధించిన అంశాలను ఈ వేదికగా చర్చిస్తారు. వీటిని దృష్టిలో పెట్టుకొని ఐరాస 1995 - 2004, 2005 - 14 దశాబ్దాలను "అంతర్జాతీయ ఆదివాసీ తెగల దశాబ్దాలు"గా ప్రకటించడం జరిగింది. ఇదే క్రమంలో 2019 ఏడాదిని "అంతర్జాతీయ స్వదేశీ తెగల సంవత్సరం"గా కూడా ప్రకటించిన విషయం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా 90 దేశాల్లో 370 మిలియన్ల ఆదివాసీలు లేదా స్వదేశీ జాతి జనులు ఉన్నట్లు అధ్యయనాలను స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ ఆదివాసీ ప్రజల్లో దాదాపు 15 శాతం వరకు కడు పేదరికంలో ఉన్నట్లు తెలుస్తున్నది. విశ్వవ్యాప్తంగా 5,000 వరకు ఆదివాసీ తెగలు, 7,000ల వరకు భాషలు ఉన్నప్పటికీ వీరు మాట్లాడే అనేక భాషలు అంతరించే ప్రమాదంలో ఉన్నాయి. కేవలం అమెజాన్ నదీ పరివాహక ప్రాంతంలో 400 వరకు ఆదివాసీ తెగలు ఉన్నట్లు, స్వదేశీ జాతుల అదుపులో దాదాపు 22 శాతం భూమి ఉన్నట్లు, వీరిలో 80 శాతం వరకు జీవ-సాంస్కృతిక వైవిధ్యం ఉన్నట్లు గమనించారు. ధరణిపై తాము జీవిస్తున్నామని అమాయకంగా అభిప్రాయపడే ఆదివాసులు ఒక వైపు ధరణి తమదే అంటూ విర్రవీగే ఆధునిక డిజిటల్ నరుడు మరో వైపు ఉండడం గమనిస్తున్నాం. భారత దేశానికి చెందిన అతి పెద్ద స్వదేశీ ఆదివాసీ తెగగా 12 మిలియన్ల జనాభాతో 'గుండు' తెగను (ఎంపీ, కర్నాటక, ఆంధ్ర, తెలంగాణ, ఒడిసా) పలు రాష్ట్రాల్లో గుర్తించారు. వీరు గుడిసెల్లో అతి సాధారణ జీవితాలను గడుపుతారు. మట్టి పాత్రలు, విలక్షణ జీవనశైలి, పలు భాషలు, సంస్కృతులను కలిగి ఉంటారు. వీరు కేశ్లాపూర్ జాతరను ఘనంగా నిర్వహించుతుంటారు. ఎంపీ, గుజరాత్, మహారాష్ట్ర, త్రిపుర ప్రాంతాల్లో 'భీల్ ఆదివాసీ తెగ"కనిపిస్తుంది. ఇతర రాష్ట్రాల్లో సంథల్ ఆదివాసీ, గ్రేట్ అండమాన్, ఖాసీ, గరో, అంగామీ, ముండా, భూటియా, చెంచులు, కొడవ, టోటో , త్రులాస్, నైషీ, బోడో, వర్లీ, టోడా, కురుంబన్, సోలిగా, సిద్ధీస్ లాంటి అనేక ప్రధాన తెగలు ఉన్నాయి. ఆధునికత వైపుకు అడుగిడుతున్న ప్రపంచ దేశాలు తమ తమ ప్రాంతాల ఆదివాసీ తెగలు, స్వదేశీ జాతులకు గొడుగులు పడుతూ, వారి సమగ్రాభివృద్ధికి బాటలు వేయాలి. ఆదివాసీల అందమైన ఆచార సాంప్రదాయాలను కాపాడుతూ, రేపటి అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని కోరుకుందాం. పేదరికం లేని అటవీ జాతులను నిర్మిద్దాం.

# అధిక సుంకాలతో వృద్ధికి దెబ్బ!

భారత ఉత్పత్తులపై అమెరికా ప్రకటించిన అధిక సుంకాలు మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపనున్నాయని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. యుఎస్ సుంకాలతో భారత ఆర్థిక వ్యవస్థ తన వృద్ధి రేటులో 50 బేసిస్ పాయింట్ల (0.5 శాతం) తగ్గుదలను చవి చూడనుందన్నారు. అయితే.. భారత్ ఈ తగ్గుదలను ఒక సంవత్సరం వరకు మాత్రమే తట్టుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఇది ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ఫైనాన్సియల్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సుబ్బారావు అన్నారు. "భారత ఆర్థిక వ్యవస్థ బలమైన పునాదులపై ఉంది. 50 బేసిస్ పాయింట్ల వృద్ధి తగ్గుదలను ఒక సంవత్సరం పాటు తట్టుకోగలదు. కానీ అది ఎక్కువ కాలం కొనసాగితే ముఖ్యంగా ఎగుమతులు, ద్రవ్యోల్బణం, విదేశీ మారక ద్రవ్యం స్థిరత్వంపై ఒత్తిడి పెరుగుతుంది." అని సుబ్బారావు అన్నారు. ప్రస్తుతం భారత్ 7 శాతం మేర వృద్ధిని నమోదు చేస్తోందని సుబ్బారావు తెలిపారు. ట్రంప్ విధించిన అధిక సుంకాలు, అంతర్జాతీయ వాణిజ్య ఆందోళనలు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు భారత వృద్ధిని ప్రభావితం చేసే అవకాశం



ఉందన్నారు. యుఎస్ అధిక సుంకాలు ఎగుమతి ఆదాయాన్ని తగ్గించి, ద్రవ్యోల్బణాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. అయితే.. ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలు ఈ టారిఫ్‌ల నుంచి మినహాయింపు ఉండటం.. భారత్‌కు కొంత ఊరటనిస్తుందన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి భారత్ కొత్త వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవాలని సూచించారు. దేశీయ తయారీని ప్రోత్సహించాలని, ఇతర ఇంధన మార్కెట్లను అన్వేషించాలని సుబ్బారావు సూచించారు. ఆసియా, ఆఫ్రికా, యూరోపియన్ దేశాలతో కొత్త వాణిజ్య ఒప్పందాలపై దృష్టి పెట్టాలన్నారు.



# గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన పాలన

బంధనపూడిలో సచివాలయం, అర్బకే ల ప్రారంభోత్సవంలో మంత్రి సుభాష్

**విశ్వం వాయిస్ న్యూస్-కాజులూరు** సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందించటంతో పాటు, అధికారులు ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాజులూరు మండలం బందనపూడి గ్రామంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా బంధనపూడి గ్రామంలో మంత్రి సుభాష్ కి ఘనస్వాగతం పలికారు. స్థానిక సర్పంచ్ దేగల తిరుమలవేణి కుమారుడు దేగల నాగేంద్ర ఆధ్వర్యంలో గజ మాలలు, తీన్మార్ డప్పులతో మంత్రి సుభాష్ కి ఘనస్వాగతం పలికారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే రూ. 4.5 లక్షలతో చెత్త నుంచి సంపద తయారు చేసే(ఎస్ డబ్ల్యు పి సి) షెడ్డు, రూ.4.28 లక్షలతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైను ను మంత్రి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం తగిన నిధులు వెచ్చించి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రజల





మౌలిక సదుపాయాలు తీర్చేందుకుగాను నిధులు వెచ్చించి, ప్రజా ప్రతినిధులు, అధికారుల ద్వారా మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గలో ఏడాది కాలంలో రూ.125 కోట్ల నిధులతో అభివృద్ధి చేశామన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దేగల తిరుమలవేణి, సత్యనారాయణ, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ భవాని శంకర్, మండల టీడీపీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణ మూర్తి, క్లస్టర్ ఇన్చార్జ్ లు వనుం వీరబ్రహ్మం, సలాది సాయిబాబు, పలివెల రాజు, టీడీపీ నాయకులు గుబ్బల యేసురాజు, మాజీ సర్పంచ్ జక్కన సూర్యకుమారి, రాజేష్, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వాడపల్లి, తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ పాలనలోనే కార్మికులకు అన్యాయం..

- జగన్ పాలనలో ఇసుక దొరక్క కార్మికులు పస్తులు
- నువ్వ అసలు ఎలక్ట్రికల్ కార్మికుడివే కాదు
- వైసీపీ పాలనలోనే కార్మికులకు అన్యాయం జరుగుతుంటే అప్పుడు ఏం చేశావు?
- నీ స్వార్థం కోసం కార్మికులను తప్పదొవ పట్టిస్తున్నావు
- ఇప్పుడు కూటమి ప్రభుత్వం కార్మికులకు న్యాయం చేస్తుంది
- వైసీపీ పాలనలోనే సంక్షేమ బోర్డు రద్దు చేశారని తెలియదా
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పై విమర్శలు తగవు
- యాళ్ళ శ్రీనివాసరావు హితవు

**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్:** వైసీపీ పాలనలో కార్మికులకు అన్యాయం జరిగితే అప్పుడు అదేపార్టీలో ఉన్న బొజ్జ రామకృష్ణ ఏం మాట్లాడకుండా ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ను విమర్శించడం మంచి పద్దతి కాదని టిఎన్టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి యాళ్ళ శ్రీనివాసరావు హితవు పలికారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరి ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షుడినని చెప్పుకునే బొజ్జ రామకృష్ణ ఆసలు ఎలక్ట్రికల్ పని నేర్చుకున్న కార్మికుడే కాదని, అతడికి పని నేర్పించిన




గురువు ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ పాలనలోనే సంక్షేమ బోర్డు రద్దు చేశారని తెలియదా అని ప్రశ్నించారు. జగన్ పాలనలో ఇసుక దొరక్క, పనులు లేక భవన నిర్మాణ కార్మికులు పస్తులు ఉన్నారని, కల్తీ మద్యం వల్ల ఎన్నో వేలమంది కార్మికులు చనిపోయారని అప్పుడు బొజ్జ రామకృష్ణ ఏం చేశాడని యాళ్ళ శ్రీనివాసరావు నిలదీశారు. అతని స్థాయికి మించి సీఎం, డిప్యూటీ సీఎం, కార్మిక శాఖ మంత్రిని, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ను విమర్శించడం సమంజసం కాదని హితవు పలికారు. క్లైములు పరిష్కారం చేస్తే అందులో బొజ్జ రామకృష్ణ రూ.3వేలు, రూ.4 వేలు కమీషన్లు లాగుతాడని ఒక మహిళ అతడి ముఖం మీదే తిట్టిందని యాళ్ళ శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా చెవిలో రోజా పువ్వులు పెట్టుకుని నిరసన తెలపడానికి నువ్వు రోజావా అని ఆయన ఎద్దేవా చేశారు. బొజ్జ రామకృష్ణ అడిగే దానిలో న్యాయం ఉంటే కూటమి ప్రభుత్వం చేత చేయించడానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సిద్దంగా ఉన్నారని, కాని అతన వైసీపీ మనిషి పైగా కార్మికుడు కాదని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఒకటొకటి చేసుకు వస్తుందని ఆయన అన్నారు. రాజమండ్రి క్వారీ మార్కెట్ సెంటర్ లోని శ్రామిక భవనం నిర్మాణం వివాదంలో ఉందని వైసీపీ నాయకులు ఎన్నికల ముందు కార్మికుల ఓట్ల కోసం ఆదరాబాదరాగా శంకుస్థాపన చేశారని, స్థానికంగా కొందరు వైసీపీ నాయకులు అక్కడ కమ్యూనిటీ హాలు నిర్మించాలని గొడవ చేసిన సంగతి తెలిసిందే కదా అని యాళ్ళ శ్రీనివాసరావు చెప్పారు. ఇక జగన్ జమానాలో అమ్మ ఒడి కొందరికే అందితే కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకంలో పిల్లలందరికీ నగదు జమ చేసిందని అందులో కార్మికుల పిల్లలే అధిక సంఖ్యలో ఉండి చదువుతున్నారని ఆయన చెప్పారు. రాజమండ్రి రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎంఆర్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ బొజ్జ రామకృష్ణ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. కార్మికులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. విలేకరుల సమావేశంలో రాజమండ్రి ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పత్తి శివ, కోశాధికారి కొండపల్లి సతీష్ కుమార్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి బోసు, సభ్యులు గోపి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ కుంభ కోణంలో మూలాలతో జగన్ జైలుకు ఖాయం

ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జోస్యం

ఆగస్టు10,11,12 తేదీలలో తిరంగా ర్యాలీలు,జెండాలను ఎగురవేసి జాతీయ భక్తిని చాటుతాం

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** బిజెపి వారధి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. వారధి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ క్రమంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమంలో కీలక పాత్ర పోషిస్తున్నట్టు చెప్పారు. గత 77 సంవత్సరాలలో ఏనాడూ లేని విధంగా మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితులలో రాష్ట్రం పెట్టుబడులకు కేంద్రంగా ఉందనుకుంటే జగన్ దానిని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా పరామర్శలు పేరుతో దండయాత్రలు చేస్తున్నారన్నారు. జగన్ - 1.0లోనే ప్రజలను పట్టించుకోలేదని తిరస్కరించారు, ఇక జగన్-2.0 లో కూడా విధ్వంసమే అన్నారు. బంగారూ పాళ్యం లో పరామర్శకు వెళ్ళినపుడు పేటిఎం బ్యాచ్ తో జగన్ వికృత చేష్టలు చేయించి



పోలీసులు, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారన్నారు. లిక్కర్ కుంభ కోణంలో మూలాలు కదలడంతో తాను జైలుకు వెళ్లడం ఖాయమని, ఈ వికృత చేష్టలకు పాల్పడుతున్నారని, రాష్ట్రం లో ఎవ్వరు పెట్టుబడులు పెట్టకుండా ఉండాలన్న దురుద్దేశం తో జగన్ ఇలా ప్రవర్తిస్తున్నారన్నారు. జగన్ ను తన పార్టీ లోని సీనియర్ నాయకులే పట్టించుకోవడం లేదని, అనేక కార్యక్రమాలు ప్రకటిస్తున్న ఎవ్వరూ స్పందించడం లేదన్నారు. లిక్కర్ కుంభ కోణం అవినీతి కి మోడల్ గా నిలిచి పోయిందని, జగన్ ఆ అవినీతి కి బ్రాండ్ అంబాసిడర్ అని విమర్శించారు. తల్లిని, చెల్లిని జగన్ ముంచేసాడని, వైస్సార్ సీపీ కూడా మునిగి పోయే నావ అన్నారు. త్వరలో జగన్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అనుగుణంగా కృషి చేస్తుంటే జగన్ వికృత చేష్టలు చేస్తున్నారన్నారు. బీజేపీ చిత్తశుద్ధి తో అంకిత భావం తో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. అదే విధంగా బీజేపీ ఆధ్వర్యంలో 10, 11, 12 తేదీలలో తిరంగా ర్యాలీలు, 15వ తేదీన పెద్ద ఎత్తున జెండాలు ఎగుర వేసి దేశ భక్తిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, బీజేపీ పూర్వ అధ్యక్షులు బొమ్మల దత్తు,బీజేపీ ఓ బి సి రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్, యానాపు ఏసు,కురగంటి సతీష్, బూర రామచంద్ర రావు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. బిజెపి వారధి కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆనం కళా కేంద్రంలో మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించమని బీజేపీ జిల్లా కల్చరల్ కన్వీనర్ చింతపల్లి సతీష్ తో పాటు పలువురు కళాకారులు విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబు,లోకేష్ ప్రజాస్వామ్యం అపహాస్యం చేస్తుంది

- గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు కూటమి ప్రభుత్వం చేస్తుందో చెప్పాలి
- ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే జీ ఓ తేవడానికి కుమ్మక్కు
- ప్రధాన కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ మండిపాటు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక మావోభవన్ లో పీడీఎస్యూ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడి భారీగా జరుగుతున్న విషయం బట్టబయలు కావడంతో విద్యాశాఖ మరియు ప్రభుత్వం కుమ్మక్కు అవుతున్నారు,దీనిలో భాగమే నూతన జి ఓ లను తీసుకుని వచ్చి ప్రశ్నించే వాళ్ళు లేకుండా షరతులు విధించడం జరుగుతుంది, దీనిని పీడీఎస్యూ రాష్ట్ర కార్యవర్గం తీవ్రంగా ఖండించింది,రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగానికి నూకలు చెల్లాయని భారత రాజ్యంగంలో ఉన్న ప్రాథమిక మౌలిక సూత్రాలు (సంఘ ,స్వభా , వాక్కు ,స్వతంత్ర ) అమలు చేయాలని ఇదే నిర్బంధం గత ప్రభుత్వం తీసుకువస్తే మైకులు బద్దలయ్యేలా చంద్రబాబు,లోకేష్ ప్రజాస్వామ్యం అపహాస్యం చేశారని విమర్శించారు. మరి కూటమి ప్రభుత్వం ఎందుకు ఈ తప్పిదాన్ని చేస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. విద్యాహక్కు చట్టాన్ని కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలకు చట్టాన్ని చేస్తుందని



దుయ్యబట్టారు, గత నెలలో నర్సరీ కి 2.74 ఫీజు దోపిడీ చేశారని ప్రభుత్వ అధికార యంత్రాంగం చోద్యం చూసిందని ప్రభుత్వ కార్యకలాపాలకు విద్యార్థులను తీసుకుని వెళ్లడం , యోగ కార్యక్రమం,తల్లికి వందనం విడుదల కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అప్పుడు కనిపించలేదు తక్షణమే ఈ జి ఓ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా శనివారం దాసరి భవన్ విజయవాడలో వామపక్ష రాజకీయ విద్యార్థి సంఘాలు ఆధ్వర్యం లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో కె భానుప్రసాద్, చంద్రశేఖర్, దినేష్ ,విష్ణు ,దమేష్ , రోహిత్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

- ఆదివాసులందరూ తరలిరావాలి
- ఏపీ ఆదివాసీ జేఏసీ పిలుపు.




**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్** ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం,ఇందుకూరు పేట గ్రామంలో ఉన్న స్త్రీ శక్తి భవనం పక్కనున్న ఆదివాసి పెద్దలతో జెండా ఆవిష్కరణ జరుగుతుందనీ ఆదివాసీలందరూ తరలి రావాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లంశేఖర్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఆదివాసి పెద్దలతో జెండా ఆవిష్కరణ ,అనంతరం అధికారకంగా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు గ్రామ పెద్దలు,ఆదివాసి సంఘాల నాయకులు,ఆదివాసి ఉద్యోగులు,ఉద్యోగ సంఘాల నాయకులు,ఆదివాసీ ప్రజా ప్రతినిధులు,మహిళలు,యువతీ యువకులు మొదలైన ఆదివాసి పెద్దలందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసి జేఏసీ నాయకులు కారం రామన్న దొర,అర గంటి వీరభద్ర రెడ్డి, యలగాడ నాగేశ్వరరావు,మడి మురళి దొర,పండ ఏడుకొండలు దొర,కలుం సూర్య ప్రకాష్ దొర,కారం రంగారావు దొర,మడకం బంగారు బాబు,దూసరి కనకదుర్గ మొదలైన వారు పాల్గొన్నారు.

# నిడదవోలులో విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

- కార్డన్ అండ్ సెర్చ్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 33 నెంబర్ లేని, రికార్డు లేని ద్విచక్ర వాహనాలు సీజ్.

సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న తూర్పుగోదావరి జిల్లా పోలీసులు.

- సమస్యలు సృష్టించిన లేదా ప్రేరేపించినా అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు.
- పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా.
- జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్



**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ వారి ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అణిచివేసేందుకుగాను శుక్రవారం తెల్లవారుజామున జిల్లాల్లో నిడదవోలు పోలీసు స్టేషన్ పరిధిలో సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో పోలిసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది సంయుక్తంగా టీములుగా ఏర్పడి విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ అపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలలో ప్రతిరోజు ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తామన్నారు. ఈ క్రమంలో జిల్లాలోని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు చేసి మద్యం, నాటు సారా, గంజాయి, నాటు తుపాకులు, మందు గుండు సామగ్రి, అక్రమ నిల్వలపై దాడులు నిర్వహించామన్నారు. అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులను ఉపేక్షించబో మని, అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు.

# యూరియా సరఫరా చేసి అన్నదాతలను ఆదుకోవాలి

- కెవికె రంగారావు



**కొవ్వూరు,విశ్వంవాయిస్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల యూరియా అందుబాటులో లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు అని రైతు సంఘం సభ్యులు కే. వి. కే. రంగారావు అన్నారు. సార్వ వరి పంటకు నీరు అందించిన 30 రోజుల్లో ఎరువులు వేయాలని సుమారు 50 రోజులైనా యూరియా కొరతతో కొన్నిచోట్ల మందులు వేయటం కుదరట్లేదు. ఆలస్యంగా వేయడం వలన ప్రయోజనం ఉండదని సార్వ పరిస్థితి ఇలాగే ఉంటే ధాల్వా వరి పంటకు ఇంకా ఎక్కువ యూరియా వినియోగించాల్సి వస్తుందని ఈ పరిస్థితి ఊహించి రైతులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది అవసరానికి మించి యూరియా బస్తాలు నిల్వ చేయడం వలన ఈ పరిస్థితి ఏర్పడింది. కొంతమంది వ్యాపారులు సరుకు సరఫరా రైతులకు సరిపడా అందకపోవడం వలన యురియా బస్తా 270 రూపాయలు కాగా పరిస్థితిని బట్టి 400 నుంచి 500 రూపాయలు వరకు అమ్మడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సంబంధిత అధికారులు వ్యవసాయ శాఖ సమన్వయం లేకపోవడం వలన ఎంత కావాలో ఊహించుకోకపోవడం వలన ఈ పరిస్థితి ఏర్పడింది. సొసైటీలో గంటల తరబడి లైన్లో నిలబడితే మనిషికి రెండు బస్తాలు ఇస్తున్నారు. ఇది ఏ మూలకు సరిపోవడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి కేంద్ర ప్రభుత్వం వారిని ఒప్పించి అన్నదాతలు అందరికీ వెంటనే యూరియా సరఫరా చేసి ఆదుకోవాలని కోరారు.

# ఎన్నికల సంఘం అధికార దుర్వినియోగమే "జనసేన" గెలుపు కు కారణమా

– మేడా శ్రీనివాస్, సందేహం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 2009 సంవత్సరంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఈ వి ఎమ్, ల కుంబకోణం జరిగింది అని గోంతేత్తి ఘోష వినిపించిన ఏకైక రాజకీయ పార్టి"రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ "అని చెప్పుకోవటానికి గర్వాంగా వుంది . ఆనాడు కార్పొరేట్ మీడియాకు మా గోష వినిపించలేదు.మా ఆర్తనాదాలు కనిపించలేదు.నేడు భారతదేశ వ్యాప్తంగా వినిపిస్తున్నది,కనిపిస్తున్నది "ఈ వి ఎమ్ "లకుంబకోణం కోసమే పెద్ద ఎత్తున చర్చ జరగటం విశేషం.. తొలి నుండి భారత ఎన్నికల సంఘం పనితీరు ఒక రకమైన కార్పొరేట్ ఈ వి ఎమ్ ల కుంబకోణంకు నాంది పలికింది అని అనేక సార్లు గోంతేత్తి అరిచిన మా ఆవేదనను ప్రధాన వ్యాపార రాజకీయ పార్టిలు ,కార్పొరేట్ మీడియా సంస్థలు పెదచెవిన పెట్టాయి. సాంకేతికంగా ఎంతో ముందున్న అమేరికా వంటి దేశం భారత్ లో పెద్ద ఎత్తున ఈ వి ఎమ్ ల కుంబకోణం జరిగింది అని ఆ దేశ ఇంటిలిజెన్స్ చీఫ్ చెబితే భారత్ లో కొంతమేరకు కదలికలు వచ్చాయి . భారత్ నిఘా వ్యవస్థ ఎంత బహినంగా వుందో గుర్తించాల్సిన బాధ్యత నేడు మన అత్యున్నత ప్రజా స్వామ్యం పై ఆధార పడి వుంది . భారత్ లో 3 సార్లు మోదీ ప్రధానిగా ఎన్నిక కాబడినా ఉత్తర ప్రదేశ్ , మహారాష్ట్రలో బిజెపి ప్రభుత్వాలు అధికారాన్ని శాశిస్తున్నా అందుకు ఎన్నికల సంఘం వ్యూహ రచనలో జరిగిన ఈ వి ఎమ్ ల కుంబకోణమే అని బావించాలి. ఆంధ్రప్రదేశ్ లో " జనసేన " గెలిచిన అన్ని స్థానాల్లోను ,ఇతర స్థానాల్లో , అన్ని పోలింగ్ బూత్ ల లోను ఈ వి ఎమ్ ట్యాంపరింగ్ జరిగింది . ఎన్నికల సంఘం ఏ స్థాయిలో " జనసేన "పార్టీకి అడ్డగోలుగా కొమ్ము కాసిందో ఆధారాలతో నిరూపించి 2024 ఎన్నికల్లో కొంతమేరకు " గాజుగ్లాస్ "గుర్తు కేటాయింపులో న్యాయస్థానం ద్వారా " రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్" పై చేయి సాధించినది. ఆ నాడు ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి విమాన ప్రమాదం ఘటనకు ప్రస్తుత ఈ వి ఎమ్,ల మాయాజాలానికి చాలా దగ్గర సంబంధాలు వున్నాయి.అనటంలో సందేహమే లేదు,కాని ఆ కుట్రను చేదించగల ఇన్వెస్టిగేషన్ సంస్థ ప్రస్తుతం భారత్ లో లేదు . మన నిఘా వ్యవస్థ ఎంత బలహీంగా వుందో నని చెప్పటంలో కొన్ని ఉదాహరణలు :మన భారతదేశం నుండి ఒక సందర్భంలో ప్రస్తుత ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కొన్ని రోజులు ఒక్కసారిగా మాయం అయ్యారు.ఆయన జాడ తెలుకోవటంలో మన నిఘా విభాగం చేతులెత్తెసింది. మరో ఘటన ఆంధ్రప్రదేశ్ నుండి సుమారు 35 వేల మంది అమ్మాయిలు కానడకుండా పోయారు.వాళ్ళు ఎక్కడున్నారో నాకు తెలుసు అంటు ప్రస్తుత జనసేన అధినేత పవన్ కళ్యాణ్ " భహిరంగంగా ప్రకటించుకున్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి చెందిన " పింక్ డైమండ్ " ఎక్కడుందో తనకు తెలుసునని ,కేంద్ర నిఘా సంస్థలు తనకు చెప్పాయని బాహటంగా పవన్ కళ్యాణ్ ప్రకటించుకున్నారు. భారతదేశంలో ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే ఎంతో గొప్ప నిఘా వ్యవస్థను నడిపించగల సమర్దులు ,మేధావులు భారత్ లో వున్నారు .పాలకులు రాజకీయ పెత్తనం కారణంగా వారి సామర్ధ్యత చతికిల పడుతుంది .ప్రస్తుత పాలనా వ్యవస్థ కారణంగా భారత్ లో కొన్ని నేరాలు %శ్రీ%, కుంబకోణాలు నిరూపించటం అసాధ్యం అనే బావించాలి . రెండు ధశాబ్దాలు పైభడి భారత్ లో జరిగిన సాధారణ ఎన్నికల్లో అర కోర గా సాగిన ఈ వి ఎమ్ కుంబకోణాలు ,ఎన్నికల సంఘం అధికార దుర్వినియోగం నేడు మహా వృక్షంగా మారి భారతదేశ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయి . భారత్ లో బారి స్థాయిలో ఈ వి ఎమ్, ల కుంబకోణం జరిగిందని పరాయి దేశాలు చెబితేనే మన కార్పొరేట్ మీడియాలో కాస్త చెలనం కలగటం భారతీయుల దురదృష్టం . కొన్ని కుల సంఘాలను , మత సంస్థలను , ప్రాంతీయ ఉన్మాద ఘటన లను ప్రోత్సహించేది . ముగించిది కూడా కార్పొరేట్ శక్తులు , కార్పొరేట్ మీడియా సంస్థలే .. భారతదేశంలో ఆది లోనే ఒక రాజకీయ పార్టి నుండి "ఈ వి ఎమ్ "లు వద్దు"బ్యాలెట్" ముద్దు అని అని గోంతేత్తి ఉద్యమించిన ఏ కైక రాజకీయ పార్టి "రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్" పార్టి అని చాటుకోవటంలో ఎంతో సంతోషంగా వుంది అని ఒక ప్రకటనలో అన్నారు.

# విద్యార్థికి చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యం

### రాష్ట్రస్థాయి క్రీడలు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు





**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్:** చాగల్లు మండలం చాగల్లు గ్రామం జడ్పీహెచ్ హైస్కూల్ నందు శుక్రవారం రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ క్రీడా మహోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ఆయన తెలియజేశారు అలాగే విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు అందించే విధంగా ప్రతి క్రీడా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన తెలియజేశారు.క్రీడల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్బలాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు క్రీడలకు కావలసినటు వంటి సౌకర్యాల పట్ల ప్రతి నియోజకవర్గంలో ఉన్నటువంటి శాసనసభ్యులు సహకారాలు ఎప్పుడూ తమకు అంతాయని అలాగే దేనికి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యం క్రీడా ప్రోత్సాహమే అని ఆయన అన్నారు, శుక్రవారం ఉదయం చాగల్లు జడ్పీహెచ్ హైస్కూల్ నందు జరుగుతున్నటువంటి ఈ క్రీడలను ఆయన ప్రారంభించడం ఎంతో సంతోషమని ఆయన తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో క్రీడలకు కావలసిన సౌకర్యాలు అందించే విధంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన తెలియజేశారు,ఈ సందర్భంగా స్పోర్ట్స్ డైరెక్టర్ రవీంద్ర మాట్లాడుతూ క్రీడాకారులకు కావలసినటు వంటి సౌకర్యాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా గతంలో కంటే కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు పెద్దపీఠం వేశారని ఆయన తెలియజేశారు, ఈ సందర్భంగా ఏం సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విద్యుత్ తో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని ఆరోగ్యకరమైన వ్యాయామాలు విద్యార్థులకు క్రీడలతో అందించాలని ఆయన తెలియజేశారు. చదువు విద్యార్థికి ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని ఆయన తెలియజేశారు క్రీడల విషయంలో తమ గ్రామం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా కూటమి ప్రభుత్వం సహాయపడు తుందని ఆయన తెలియజేశారు ఈరోజు రాష్ట్రవ్యాప్త క్రీడలు తమ చాగల్లు గ్రామంలో నిర్వహించడం చాలా సంతోషకరమని ఆయన తెలియజేశారు,ఈ కార్యక్రమంలో ఈ క్రీడలకు 13 జిల్లాల నుంచి విచ్చేసిన విద్యార్థులకు వారికి వసతి మరియు భోజనం సదుపాయాలు ఏర్పాటు చేసిన నఫీజ్ ఫైర్ వర్క్ అధినేత మహమ్మద్ నఫీజ్ కు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కరటూర్ సతీష్, దొంగ రామకృష్ణ, తాళ్లూరి ప్రసాద్, తాళ్లూరి శ్రీను, బొల్లెన శివ నాగేంద్ర, బిజెపి తాళ్లూరు ప్రసాద్, జనసేన మిరియాల సతీష్, పిఈటి విజయ్ కుమారి, సుధాకర్, జిల్లా పిడి అసోసియేషన్ సెక్రెటరీ నాగరాజు , సీనియర్ పిఈడి చిక్కాల సతీష్ కుమార్, పాలేటి శ్రీనివాస్, కోడి రామ్ కుమార్, పేరెంట్ కమిటీ గోపాలకృష్ణ, మాజీ భగవాన్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలుగువారి సంప్రదాయం శ్రావణ శుక్రవారం

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం**



శ్రావణ శుక్రవారం అనేది హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన రోజు. ఇది తెలుగువారికి చాలా విశిష్టమైనది. ముఖ్యంగా వివాహమైన స్త్రీలు ఈ రోజున లక్ష్మీదేవిని పూజించడం ద్వారా సిరిసంపదలు, సౌభాగ్యం దీర్ఘ సుమంగళీ ప్రాప్తి కలుగుతాయని ప్రగాఢ విశ్వాసం లక్ష్మీదేవికి ఎంతో ఇష్టమైన మాసం శ్రావణమాసం . అందులోనూ శుక్రవారం లక్ష్మీదేవికి అంకితం చేయబడింది ఈరోజున అమ్మ లక్ష్మీదేవిని పూజిస్తే విశేష ఫలితాలు లభిస్తాయి. శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం తెలుగు వారందరూ ఆచరిస్తారు. ఈ వ్రతం అష్టలక్ష్మి పూజకు సమానమని నమ్ముతారు. మొత్తంగా చెప్పాలంటే తెలుగింటి ఆడపడుచులకు ఎంతో ఇష్టమైన ప్రీతికరమైన రోజు శ్రావణ శుక్రవారం.

## హాజ్ యాత్రికులకు లక్ష ఆర్థిక సాయం...

### టీడీపీ టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు కరిముల్లాషా ఖాదరి హర్షం...



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** ముస్లింలు పవిత్రంగా భావించే హాజ్ యాత్ర చేసే యాత్రికులకు కూటమి ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేయడం పట్ల హర్షం వ్యక్తపరిచిన టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి కరీం.గత జూన్ నెలలో యాత్ర పూర్తి చేసి వచ్చిన హాజ్ యాత్రికులు 72 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున 72 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ముస్లింల అభ్యున్నతికి నిరంతరం పాటుపడే నాయకుడు సీఎం నారా చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు.రాబోయే 2026 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ విజయవాడ నుండి వెళ్లే హాజ్ యాత్రికులకు కూడా ఈ ఆర్థిక సాయం వర్తిస్తుందని,ఎన్నికలకు ముందు చంద్రబాబు హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని అన్నారు.గతంలో మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని,ఎక్కడా లేని విధంగా ముస్లిం మైనార్టీలకు చెందిన మసీద్ ఇమామ్ లకు,మౌజన్ లకు గౌరవ వేతనాలు ఇవ్వడం జరుగుతుందని. అంతేకాకుండా మసీదులు, ఆషుర్ ఖానాలకు,దర్గాలకు,బరేయల్ గ్రౌండ్స్ కి అనేక ముస్లిం సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని ముస్లింలు అంతా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారని కేవలం మండపేటలోనే గత తెలుగుదేశం ప్రభుత్వంలో సుమరు 5 కోట్ల విలువ చేసే స్థలము కేటాయించడమే కాకుండా దాని నిర్మాణనికీ సుమారు 2 కోట్ల ఇవ్వటం జరిగిందని , మిగిలిన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వేగుళ్ల త్వరలో నిధులు మంజురు చేయంచడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే వేగుళ్ళ పుట్టినరోజు వేడుకలు..



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.పట్టణ టీడీపీ అధ్యక్షులు మత్సా నాగబాబు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు,కార్యకర్తలతో కలసి ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రు శ్రీ వరప్రకాష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అందరి ఆధ్వర్యంలో ఆయన కేక్ కట్ చేసి ఎమ్మెల్యే వేగుళ్ళ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న తమ నాయకుడు వేగుళ్ళ జోగేశ్వరరావుకు అయరారోగ్యాలు కలగాలని కోరారు.అనంతరం పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు ఆధ్వర్యంలో ధర్మగుండం చెరువు వద్ద ఉన్న మయూరి వృద్ధాశ్రమంలో వేగుళ్ళ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. తొలుత వృద్ధులతో కలసి కేక్ కట్ చేసి వేగుళ్ళకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.అందరికీ స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా వృద్దులకు రాంబాబు భోజనాలు ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ పై అవహేళనగా మాట్లాడటం సబబు కాదు....



**మండపేట టౌన్... విశ్వం వాయిస్ న్యూస్...** ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ పై జనసేన పార్టీ నాయకులు కించ పరుస్తూ అవహేళనగా మాట్లాడటం సబబు కాదని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, దళిత నేత పలివెల సుధాకర్ అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న వికృత పాలన అరాచక శక్తులను ప్రోత్సహిస్తున్న విధానాలను తప్పు పట్టారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. సాధారణ స్థాయి నుంచి శాసనమండలి స్థాయి వరకు ఎదిగిన క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ పై కూటమి ప్రభుత్వంలో ఉన్న జనసేన పార్టీ నాయకులు కించ పరుస్తూ అవహేళనగా మాట్లాడటం సబబు కాదని హెచ్చరించారు. భారతరాజ్యంగ చట్టం ప్రకారం ప్రశ్నించేహక్కు ఉందన్నారు.ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కవింపు చర్యలు, బెదిరింపులకు ఇజ్రాయిల్ బెదిరిపోయేవారు కాదన్నారు.ఈ సమావేశంలో వైసీపీ దళిత నేత కొనాల చంద్రబోస్ పాల్గొన్నారు.

## ఎలక్షన్ కమిషన్ కు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జరిపిన ప్రెస్మీట్ లో కర్నాటక లో జరిగిన ఎన్నికల లో నకిలీ ఓట్లు మరియు దొంగ ఓట్లు సుమారు ఒక లక్ష ఓట్లు చేర్చారని మరియు ఓటర్ల జాబితా లో అవకతవకలు జరిగాయని బహిరంగంగా మీడియా ముందు ప్రకటిస్తే దానికి జవాబు చెప్పాల్సిన అవసరం ఎలక్షన్ కమీషన్ కి మరియు బీజేపీ ప్రభుత్వానికి ఉన్నదని ఈ ప్రశ్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఒక్కరిదీ కాదు అని ఆ ప్రశ్న ప్రజలది అని ఈ ప్రజాస్వామ్య దేశంలో ప్రజల దే పై చేయి అని ఖచ్చితంగా దీనికి ఎలక్షన్ కమీషన్ సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని మరియు ఈ విషయం పై సుప్రీం కోర్టు సరైన విచారణ జరిపి రాజ్యాంగ విలువలు ను కాపాడాలని అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ రాష్ట్ర కో ఆర్డినేటర్ షేక్ అన్సారి మీడియా సమావేశం లో తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉందుర్తి పరంజ్యోతిని ఘనంగా సన్మానించిన బుల్లయ్య



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గం అంబాజీపేట మండలం కే పెదపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు 1983 సంవత్సరం నుండి తెలుగుదేశం సీనియర్ కార్యకర్త ఉందుర్తి పరంజ్యోతిని వక్కలంక బుల్లయ్య ఘనంగా సన్మానించారు.1983 సంవత్సరం నుండి నుండి కార్యకర్త పార్టీలో చురుగ్గా పాల్గొన్న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడువక్కలంక బుల్లయ్య ఇంటికి వచ్చిన సందర్భముగాఆయనను ఘనంగా ఎన్టీఆర్ యువసేన అధ్యక్షుడు వక్కలంక బుల్లయ్య ఘనంగా సన్మానించారు.

## అమలాపురంలో కదలని చెత్త ట్రాక్టర్




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులు బాధలు వర్ణనాతీతం.వార్డు లలో పరిశుభ్రత లోపించిందని కౌన్సిల్ సమావేశంలో నిలదీస్తున్న కౌన్సిలర్లు. పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వవలసిన గ్లౌజులు గాని యూప్రన్స్ గాని. పనిముట్లు ఇవ్వడం లేదని కార్మికుల ఆవేదన.తుప్పు పట్టి పోతున్న ట్రాక్టర్స్ మరమ్మతులు చేయమని సిబ్బంది అధికారులకు చెబుతున్న పట్టించుకోవడంలేదని అంటున్నారు.ఇలా తుప్పు పట్టిన ట్రాక్టర్లతో పట్నంలో పరిశుభ్రత ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. అమలాపురం పట్నంలో బ్లీచింగ్ జల్లి చాలాకాలం అయిందని వార్డు ప్రజలు అంటున్నారు..

## నూకపేయి సూర్య చంద్రరావుని పరామర్శించిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్** అంబాజీపేట మండలం మొసలపల్లి జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నూకపెయ్యి సూర్యచంద్రరావుని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ శుక్రవారం ఆయన నివాస గృహంలో పరామర్శించి ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇటవలె అమలాపురం కిమ్స్ హాస్పిటల్ కాలుకు శస్త్ర చికిత్స చేయించుకోని ఇంటికి చేరుకున్న సందర్భంగా ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు .

# ఎస్ఐఆర్ ఒక వ్యవస్థీకృత చోరీ

బిహార్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఒక 'సంస్థాగత దొంగతనం'గా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అభివర్ణించారు. 'పేదల ఓటు హక్కులను హరించే లక్ష్యంతో ఎన్నికల సంఘం, బీజేపీతో బహిరంగంగా కుమ్మక్కు అవుతోంది' అని తీవ్ర ఆరోపణలు చేశారు.

రాహుల్ గాంధీ తన యూట్యూబ్ ఛానల్‌లో ఈ ఆరోపణలు చేస్తూ ఓ వీడియో పోస్ట్ చేశారు. అందులో 'మేము ఈసీ చేస్తున్న చోరీని పట్టుకున్నాము. అది తెలుసు కాబట్టే ఈసీ బిహార్‌లో ఎస్ఐఆర్‌ను తీసుకువచ్చింది' అని అన్నారు.

ఎన్నికలను ప్రభావితం చేసేందుకు!

ఎలక్షన్ కమిషన్, బీజేపీలు కలిసి ఎన్నికలను కూడా ప్రభావితం చేసేందుకు కుమ్మక్కు అయ్యాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలోని వివిధ నియోజక వర్గాల్లో జరిగిన 'ఓట్ల చోరీ'పై కాంగ్రెస్ చేసిన దర్యాప్తు గురించి తన యూట్యూబ్ వీడియోలో వివరించారు. అందులో ఒక ఉదాహరణగా, 2024 లోక్? సభ ఎన్నికలకు సంబంధించి, కర్ణాటకలోని ఒక నియోజకవర్గం డేటాను ఆయన విశ్లేషణ చేశారు. రాహుల్ గాంధీ ఆ వీడియోలో ఏం చెప్పారంటే?

"కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో 5 రకాల అవకతవకలు జరిగాయి. దీనితో లక్షకు పైగా ఓట్లు చోరీకి గురయ్యాయి. ఎలా అంటే?

2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో, మహాదేవపుర సెగ్మెంట్?లో 1,00,250 ఓట్లు చోరీకి గురయ్యాయి. అందులో 11,965 ఓట్లు నకిలీవి. 40,009 మందివి నకిలీ లేదా చెల్లని చిరునామాలు, 10,452 మంది బల్క్ ఓటర్లు లేదా ఒకే చిరునామా కలిగిన ఓటర్లు. 4,132 మంది చెల్లని ఫోటోలు ఉన్న ఓటర్లు. 33,692 మంది ఓటర్లు ఫారమ్? 6ను దుర్వినియోగం చేశారు. మహాదేవపుర లాగానే మన దేశంలో 100కుపైగా అసెంబ్లీ సెగ్మెంట్లలో ఇలా ఓట్ల చోరీ జరిగి ఉంటుందని నేను నమ్ముతున్నాను. వాస్తవానికి బీజేపీకి 10–15 సీట్లు తక్కువ వచ్చుంటే, మోదీ ప్రధానమంత్రి అయ్యుండేవారు కాదు. ఇండియా కూటమి ప్రభుత్వం వచ్చి ఉండేది.



ఇంకా క్లియర్‌గా చెప్పాలంటే, మహాదేవపురలో 11,965 మంది డూప్లికేట్ ఓటర్లు ఉన్నారు. గుర్?కీరత్? సింగ్ డాంగ్ దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 4 వేర్వేరు బూతుల్లో ఓటరుగా ఉన్నాడు.

మహాదేవపురలో చాలా మంది ఓటర్ల ఇంటి నెంబర్? 0. ఇలా చెల్లని చిరునామాలతో 40,009 మంది ఓటర్లు ఉన్నారు.

ఇంటి నంబర్ 35లో ఏకంగా 80 మంది ఓటర్లు ఉన్నారు. ఇలాంటి బల్క్ అడ్రస్?లు ఉన్న ఓటర్లు మహాదేవపురలో 10,452 మంది ఉన్నారు.

ఇక చెల్లని ఫోటోలు ఉన్న ఓటర్లు 4,132 మంది ఉన్నారు.

ఫారమ్ 6 దుర్వినియోగం చేసి ఓటర్లు 33,692 మంది ఉన్నారు. ఇందులో రెండు నెలల్లో రెండు సార్లు నమోదు చేసుకున్న 70 ఏళ్ల మహిళ శకున్? రాణి ఉన్నారు. ఈ విధంగా బీజేపీ, ఈసీ భారతదేశంలో ఎన్నికలను ప్రభావితం చేయడానికి కుట్ర పన్నుతున్నాయి. దీనికి సంబంధించిన మొత్తం ఆధారాలు ఇక్కడ ఉన్నాయి. మేము కేవలం నకిలీ ఓట్ల చేరికను మాత్రమే పరిశీలించాం. అయితే నిజమైన ఓటర్ల తొలగింపు సంఖ్య, కొత్త ఓటర్ల చేరిక కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

ప్రస్తుతానికి మేము ఒక రకమైన ఓట్ల చోరీని మాత్రమే గుర్తించగలిగాము. ఇతర పద్ధతులను ఇంకా పరిశీలించలేదు. అయితే ఎలక్షన్ కమిషన్ చేస్తున్నది రాజద్రోహం. మా సమయం వచ్చినప్పుడు, వాళ్లను కచ్చితంగా పట్టుకుంటాం. ఎవర్నీ విడిచిపెట్టం"

**ఎందుకు జాప్యం చేస్తున్నారు?**

బిహార్‌లో ఎస్ఐఆర్ ముగిసిన తరువాత, ఓటర్ల జాబితాలో పేర్లను చేర్చమని, లేదా తొలగించమని ఏ రాజకీయ పార్టీ తమను సంప్రదించలేదని ఎలక్షన్ కమిషన్ స్పష్టం చేసింది. అంతేకాదు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పుడు ఎందుకు అభ్యంతరాలు లేవనెత్తడం లేదని ప్రశ్నించింది. "రాహుల్ గాంధీ ఎప్పటిలాగే, ఈసీ ప్రశ్నలకు, బిహార్? ఎన్నికల తరువాతే బదులు ఇస్తారని తెలుస్తోంది" అని ఓ ఎన్నికల అధికారి ఎద్దేవా చేశారు. కర్ణాటక, మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని లోక్?సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించిన నేపథ్యంలో ఈసీ ఈ విధంగా ప్రతిస్పందించింది.

# ట్రంప్‌కు మరో షాక్



న్యూఢిల్లీ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మరో షాకిచ్చారు భారత ప్రధాని నరేంద్ర మోదీ. అమెరికా–భారత్‌ల మధ్య నెలకొన్న టారిఫ్‌ల వివాదంతో రష్యాతో వాణిజ్య సంబంధాలకే మోదీ జై కొట్టారు. శుక్రవారం రష్యా అధ్యక్షుడు పుతిన్‌క స్వయంగా ఫోన్ చేసిన మోదీ.. ఆయనతో సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ క్రమంలోనే భారత్‌కు రావాలని మోదీ ఆహ్వానించారు. 23వ భారత–రష్యా వార్షిక సదస్సుకు హాజరుకావాలని మోదీ ఆహ్వానం పలికారు. మరొకవైపు ఉక్రెయిన్‌లో తాజా పరిస్థితులను మోదీకి వివరించారు పుతిన్. ఉక్రెయిన్‌తో సంబంధాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పుతిన్‌కు విన్నవించారు మోదీ. ఇదే సమయంలో రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రష్యా అధ్యకుడు పుతిన్‌తో ఫలప్రదమైన సంభాషణ జరిగిందని ప్రధాని మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు. ద్వైపాక్షిక సంబంధాల్లో పురోగతిపై సమీక్ష జరిపామని తెలిపారు. ఈ ఏడాది చివర్లో పుతిన్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఎదురు చూస్తున్నానని రాసుకొచ్చారు. ఇప్పటికే బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డా సిల్వా, ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇరుదేశాలపై అమెరికా 50 శాతం సుంకాలు విధించటంతో ఇరు దేశాధినేతలు ఏం మాట్లాడుకున్నారన్న దానిపై ఆసక్తి నెలకొంది.

**భారత్‌లో పర్యటించనున్న పుతిన్**

మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్ త్వరలో భారత్‌కు రానున్నారు. ఈ ఏడాది చివర్లో ఆయన పర్యటన ఉండనుందని, దీనికి సంబంధించిన తేదీల ఖరారుపై కసరత్తు చేస్తున్నట్లు జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ వెల్లడించారు. రష్యా పర్యటనలో ఉన్న డోభాల్, గురువారం రష్యా భద్రతామండలి కార్యదర్శి సెర్గీ షోయిగుతో సమావేశమైన అనంతరం ఈ ప్రకటన చేశారు. మరోవైపు అధ్యక్షుడు పుతిన్‌తోనూ డోభాల్ సమావేశమయ్యారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంతో భారత్?పై 25శాతం విధించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్. అనంతరం ఇటీవల దీనిని మరో 25శాతం టారిఫ్?లను పెంచారు. వాణిజ్య చర్చలు కొనసాగుతుండగానే మొత్తంగా భారత్? దిగుమతులపై అమెరికా 50శాతం సుంకాలు విధించింది. మొదట విధించిన సుంకాలు ఆగస్టు 7 నుంచి అమల్లోకి రాగా, అదనపు సుంకాలు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. కాగా, అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ తేల్చి చెప్పారు. ఎంత మూల్యమైనా చెల్లించేందుకు తాను సిద్ధమేనని స్పష్టం చేశారు.

**అమెరికా ఆయుధాల కొనుగోలుకు భారత్ విముఖత**

అగ్రరాజ్యం నుంచి కొత్త ఆయుధాలను, వైమానిక విమానాలను కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ క్రమంలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తన అమెరికా పర్యటన రద్దు చేసుకున్నారు. ట్రంప్ భారత్‌పై విధించిన భారీ సుంకాలతో డొనాల్డ్ ట్రంప్ రెండో దఫా పాలనలో అమెరికా, భారత్ మధ్య సంబంధాలు దెబ్బతింటున్నాయిభారత్ మిత్రదేశమే అయినా అమెరికాతో వాణిజ్యం అనుకున్నంత సంతృప్తిగా జరగడం లేదని.. పైగా రష్యాతో చమురు కొనుగోళ్లు జరుపుతోందంటూ ట్రంప్ గతంలో 25 శాతం టారిఫ్ విధించారు. ఆపై అగష్టు 6వ తేదీన.. తాను చెప్పినా వినలేదంటూ మరో 25 శాతం సుంకాలు ప్రకటించారు. అమెరికాతో వాణిజ్యం జరిపే దేశాల్లో భారత్‌పై విధించిన సుంకమే హయ్యెస్ట్. దీంతో.. ట్రంప్ నిర్ణయాన్ని భారత్ అన్యాయంగా పేర్కొంది. అమెరికా, ఐరోపా దేశాలు తమ దేశాలకు అనుగుణంగా రష్యాతో వాణిజ్యం చేస్తుండడాన్ని ప్రముఖంగా లేవనెత్తింది కూడా. అయితే భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండబోవని ట్రంప్ తాజాగా వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో ట్రంప్ టారిఫ్ వార్‌పై తాము కూడా తగ్గేదే లేదని భారత్ సంకేతాలిచ్చింది. రష్యాతో చమురు ఒప్పందాలు ఆగేది లేదని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. అదే సమయంలో.. రాజీ పడేది లేదని, సుంకాలతో భారీ మూల్యం చెల్లించేందుకైనా సిద్ధమని భారత ప్రధాని మోదీ ప్రకటించారు. అమెరికా సుంకాలపై అటు రష్యా, ఇటు అనూహ్యంగా చైనా భారత్‌కు మద్ధతుగా నిలిచాయి. ఈ క్రమంలో.. భారత ప్రధాని మోదీ త్వరలో చైనాలో పర్యటిస్తుండగా, రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనకు వస్తుండడం ఆసక్తికర చర్చకు దారి తీసింది. ప్రత్యేకంగా పుతిన్‌కు ఫోన్ చేసి మోదీ ఆహ్వానించి ట్రంప్‌కు ఊహించని షాకిచ్చారు మోదీ.

# మోదీ దెబ్బ.. ఇది ట్రంప్ రాయబారమా?

అమెరికా విషయంలో ఏదైతే అది అయ్యిందనే నిర్ణయానికొచ్చింది భారత్. ఇప్పటిరకూ అమెరికాతో సంబంధాలపై ఆచితూచి అడుగులేసిన భారత్.. ఇప్పుడు ఒక అడుగు ముందుకేసి రష్యాతో వాణిజ్య ఒప్పందానికే ఓకే చెప్పింది. గత కొంతకాలంగా ట్రంప్ విధించే సుంకాలపై సహనంగా ఉన్న భారత్.. అమెరికా ఆయుధాల కొనుగోలుకు తాత్కాలికంగా ఫుల్‌స్టాప్ పెట్టింది. 'రోజూ భయపడుతూ కూర్చుంటే ట్రంప్ ఏదొక నిర్ణయంతో ఇరకాటంలో పెడుతూనే ఉంటారని నిర్ణయానికి ముగింపు పలకాలనే ఉద్దేశంతో భారత్.. ఎట్టకేలకు స్పందించింది. ఎంత సుంకాన్ని అయినా భరిస్తామని, అయితే రష్యాతో వాణిజ్య ఒప్పందం విషయంలో రాజీ పడేది లేదనే సంకేతాలు పంపింది. ఇప్పటివరకూ అమెరికాను మిత్రదేశంగా భావించిన భారత్.. ఉపయోగం లేని మిత్రత్వం అవసరం లేదనే విషయాన్ని యూఎస్‌కు అర్థమయ్యేలా చెప్పేసింది. తర్వాత పరిస్థితులు ఎలా ఉన్నా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు తాము లొంగమనే విషయాన్ని తేటతెల్లం చేసింది. అమెరికా–భారత్‌ల మిత్రత్వం దాదాపు చెడిందనే సంకేతాల నడుమ ఇజ్రాయిల్ రంగంలోకి దిగింది. ఇజ్రాయిల్ ప్రధాని నెతాన్యాహూ భారత్ పర్యటనకు రాబోతున్నట్లు తెలుస్తోంది. భారత పర్యటనలో నెతాన్యాహూ మోదీని కలిసి ఓ సలహా ఇవ్వనున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మరి ఆ సలహా ఏమిటనేది పక్కన పెడితే.. డొనాల్డ్ ట్రంప్‌కు అత్యంత సన్నిహితుడైన నెతాన్యాహూ భారత్‌కు ఎందుకు రానున్నారనే చర్చ నడుస్తోంది. ఇది అమెరికా ఆడుతున్న డ్రామాగా ఉందని మరొక వాదన వినిపిస్తోంది. అమెరికాతో వాణిజ్య సంబంధాలను తాత్కాలికంగా పక్కన పెట్టిన భారత్‌ను ఒప్పించేందుకు నెతాన్యాహూను ట్రంప్ రాయబారిగా పంపడానికి సిద్ధమయ్యారనే వాదన తెరపైకి వచ్చింది. ప్రత్యేకంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేసి మోదీ మాట్లాడటం, అమెరికా ఆయుధాలను, వైమానిక క్షిపణులకు కొనుగోలుపై భారత్ విముఖత వ్యక్తం చేసిన తరుణంలో నెతాన్యాహూ ఆ దిశగానే మోదీతో మాట్లాడేందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. అమెరికా అనేది భారత్‌కు అతిపెద్ద మార్కెట్ అనే అంశం అందరికి తెలిసిందే. ఆటువంటి తరుణంలో కూడా భారత్.. అమెరికాతో రాజీ పడేందుకు సిద్ధంగా లేకపోవడంతో నెతాన్యాహూను ట్రంప్ రంగంలోకి దింపే ఆలోచన కూడా చేసి ఉండొచ్చు. ట్రంప్ అందితే జుట్టు, అందకపోతే కాళ్లు పట్టుకుంటారనే విమర్శ కూడా ఆయనపై ఉంది. అగ్రరాజ్యం అమెరికా అనేది మినహాయిస్తే ఇక్కడ ట్రంప్ గొప్పతనం ఏమీ లేదు. తాము చెప్పినట్లు 'ఆడాలని' ట్రంప్ అనుకుంటూ ఉంటారని, అది అన్ని దేశాలతో కుదరదనే విషయం భారత్ చెప్పకనే చెప్పేసింది.. ఇప్పుడు భారత్, రష్యా, చైనాల మైత్రితో అమెరికాకు గుండెల్లో రాయి పడినట్లే ఉంది. మూడు అగ్రదేశాలు ఏకం అవుతున్న తరుణంలో డొనాల్డ్ ట్రంప్‌ను కాస్త ఇరకాటంలో పడేసినట్లే ఉంది. ఎప్పుడూ భారత్‌కు వ్యతిరేకంగా ఉండే చైనా కూడా, ఇప్పుడు ట్రంప్ బెదిరింపులను తట్టుకోలేకపోతోంది. మన మంచిని కోరలేని శత్రువుకు అంగుళం చోటిస్తే మొత్తం ఆక్రమిస్తారంటూ ట్రంప్ వైఖరిని తీవ్రంగా తప్పుపట్టింది.

## మతం దాచి పెళ్లి.. ఇకపై చెల్లదు

మత మార్పిడిలపై హరియాణా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మతాన్ని దాచిపెట్టి పెళ్లి చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు హరియాణా చట్టవ్యతిరేక మతమార్పిళ్ల నిరోధక చట్టం 2022ను పాటించాలని జిల్లా కలెక్టర్లకు, పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ చట్టం ప్రకారం మతాన్ని దాచి చేసుకున్న పెళ్లి చెల్లదు. ఇంకా చట్టరీత్యా విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుంది. దీంతో పాటు వివాహం కోసం జరిగే మతమార్పిడిని ఈ చట్టం నిరోధిస్తుంది. ఈ చట్టాన్ని అతిక్రమిస్తే జరిమానాతో పాటు శిక్షలు విధిస్తారు. అవేంటంటే

చట్ట వ్యతిరేక మత మార్పిడి 1–5 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ. లక్ష జరిమానా

మతాన్ని దాచిపెట్టి వివాహం 3–10 ఏళ్ల జైలు శిక్ష, రూ. 3 లక్షల జరిమానా, వివాహం చట్టరీత్యా చెల్లదు.

ఎస్?సీ, ఎస్టీకి చెందిన మైనర్? లేదా ఇతర వ్యక్తులను మతం మారిస్తే 4–10 ఏళ్ల జైలు శిక్ష, సుమారు రూ.3 లక్షల జరిమానా

సామూహిక మత మార్పిడి (ఇద్దరికి మించితే) 5–10ఏళ్ల జైలుశిక్ష, సుమారు రూ.4 లక్షల జరిమానా

చట్ట వ్యతిరేక మత మార్పిడి ద్వారా జన్మించే శిశువును చట్టబద్ధంగానే పరిగణిస్తారు. అయితే, పిల్లల వారసత్వ హక్కులు మాత్రం మతం ఆధారంగా కాకుండా సాధారణ వారసత్వ హక్కులు వర్తిస్తాయి.

చట్టం ప్రకారం మత మార్పిడి ఎలా?

మతం మారాలని భావిస్తున్న వ్యక్తి మొదటగా డిప్యూటీ కమిషనర్? ఎదుట సంబంధిత డిక్లరేషన్? ఫారమ్?ను నింపాలి. ఒకవేళ మతం మారే వ్యక్తి మైనర్? అయితే, వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా ఫారమ్? బీ నింపాలి. మత పెద్దలు, నిర్వాహకుల సమక్షంలో మార్పిడి జరుగుతుంటే అందుకు సంబంధించిన వివరాలను ముందుగానే ఫారమ్? సీ ద్వారా అందించాలి. ఆ తర్వాత వీటిని పరిశీలించి డిప్యూటీ కమిషనర్? నోటీసులు జారీ చేస్తారు.

**మత మార్పిడిని ఎలా ఆపాలి?**

నోటీసులు జారీ చేసిన తర్వాత ఎవరైనా 30 రోజుల లోపు డిప్యూటీ కమిషనర్?కు అభ్యంతరాలు తెలపాలి. గడువు ముగిసిన తర్వాత అభ్యంతరాలను పరిశీలించి దర్యాప్తు చేస్తారు. మత మార్పిడి బలవంతంగా, మోసపూరితంగా జరిగినట్లు తేలితే దీనిని రద్దు చేస్తారు. అయితే, ఎవరి మత స్వేచ్ఛను అడ్డుకోమని ప్రభుత్వ ఉద్దేశం కాదని, దీని పేరిట చట్ట వ్యతిరేక కార్యకలాపాలను నిరోధించడమేనని తెలిపింది.

## నిర్ణీత ప్రక్రియ ప్రకారమే రక్షణ కొనుగోళ్లు



అమెరికా నుంచి ఆయుధాల కొనుగోలుకు సంబంధించిన చర్చలను భారత్ నిలిపివేసిందంటూ ప్రచారంలో ఉన్న వార్తలను రక్షణ మంత్రిత్వ శాఖ వర్గాలు తీవ్రంగా ఖండించాయి. ఆ వార్తలు పూర్తిగా అవాస్తవమని, కల్పితమని స్పష్టం చేశాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ వదంతులు తెరపైకి రావడం గమనార్హం. ఈ సున్నితమైన అంశంపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ, రక్షణ శాఖ వర్గాలు ఈ పుకార్లను తోసిపుచ్చాయి. "అమెరికాతో రక్షణ కొనుగోళ్లకు సంబంధించిన చర్చలను భారత్ నిలిపివేసిందంటూ వస్తున్న వార్తలు అవాస్తవం, కల్పితం. నిర్దేశిత నిబంధనల ప్రకారమే వివిధ కొనుగోళ్ల ప్రక్రియలు ముందుకు సాగుతున్నాయని స్పష్టం చేస్తున్నాం" అని ఓ అధికారి తెలిపారు. కొన్ని కీలక ఒప్పందాల ప్రకటన కోసం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ త్వరలో వాషింగ్టన్ వెళ్లాల్సి ఉండగా, ఆ పర్యటన రద్దయిందని వచ్చిన వార్తల్లో కూడా నిజం లేదని తేల్చిచెప్పాయి. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతి చేసుకుంటోందన్న కారణంతో, ఉక్రెయిన్‌పై దాడికి పరోక్షంగా నిధులు సమకూరుస్తోందని ఆరోపిస్తూ ఆగస్టు 6న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత వస్తువులపై అదనంగా 25 శాతం సుంకం విధించారు. దీంతో భారత ఎగుమతులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఈ పరిణామంతో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్నాయని విశ్లేషకులు భావిస్తున్న తరుణంలో ఈ వదంతులు వ్యాపించాయి.

## అలహాబాద్ హైకోర్టు జడ్జి ఇష్యూ..
## సీజేఐ గవాయ్ లేఖతో ఆదేశాలను వెనక్కు తీసుకున్న సుప్రీంకోర్టు

అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్?కు క్రిమినల్ కేసులు అప్పగించవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీనిపై జస్టిస్ జేబీ పార్దివాలా నేతృత్వంలోని ధర్మాసనానికి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఓ లేఖ రాశారు. అందులో జస్టిస్ ప్రశాంత్ కుమార్ విషయంలో ఇచ్చిన ఆదేశాలను పునఃపరిశీలించాలని కోరారు. దీనితో ఆగస్టు 4న తాము ఇచ్చిన ఆదేశాల్లోని 2 పేరాలను సర్వోన్నత న్యాయస్థానం తొలగించింది. దీనిపై జస్టిస్ పార్దివాలా, "దేశ ప్రజల మనస్సుల్లో మన న్యాయవ్యవస్థ గౌరవం ఉండేలా చూసుకోవడమే లక్ష్యంగా ఆగస్టు 4న మేము ఉత్తర్వులు ఇచ్చాం. ఇది మన న్యాయవ్యవస్థపై విశ్వాసం బలోపేతం చేయడంలో తోడ్పడుతుంది. అయితే సీజేఐ రాతపూర్వకంగా అభ్యర్థన చేసినందున, ఆయనపై గౌరవంతో, మేము ఆగస్టు 4న ఇచ్చిన ఆదేశాల్లోంచి వరుసగా 25, 26 పేరాలను తొలగిస్తున్నాము. అయితే మేము ఈ పేరాగ్రాఫ్?లను తొలగిస్తున్నప్పటికీ, వీటిని పరిశీలించే బాధ్యతను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వదిలేస్తున్నాం. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రోస్టర్ నిర్ణయించే అధికారం ఉంటుందని మేము అంగీకరిస్తున్నాం. మేము జారీ చేసిన ఆదేశాలు కూడా హైకోర్టు పారిపాలనాధికారంలో ఎలాంటి జోక్యం చేసుకోలేదని మేము స్పష్టం చేస్తున్నాం. అయితే సంస్థాగతంగా చట్ట పాలనను ప్రభావితం చేసే పరిస్థితిలు ఏర్పడినప్పుడు కచ్చితంగా సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుంటుంది." అని అన్నారు.

జస్టిస్ ఆర్.మహదేవన్ దీనిపై స్పందిస్తూ, "ఆ ఆదేశాలు న్యాయమూర్తి తప్పు లేదా పొరపాటుకు సంబంధించిన విషయం కాదు. అవి న్యాయవ్యవస్థపై గౌరవం, విశ్వాసాన్ని కాపాడే దృక్పథంతో జారీ చేసిన ఆదేశాలు" అని స్పష్టం చేశారు. "ఈ దేశంలో ప్రజలు న్యాయం కోసం వివిధ న్యాయస్థానాలను ఆశ్రయిస్తారు. అందులో 90 శాతం మంది కేవలం హైకోర్టుల వరకు మాత్రమే రాగలుగుతారు. కేవలం 10 శాతం మంది మాత్రమే న్యాయం కోసం సుప్రీంకోర్టు వరకు వస్తారు. అందుకే న్యాయవ్యవస్థ చట్టానికి అనుగుణంగా పనిచేయాలని, అసంబద్ధమైన, అహేతుకమైన ఆదేశాలు ఇవ్వరాదని ఆశిస్తుంటారు. కనుక సంస్థాగత విశ్వసనీయతను కాపాడుకోవడం హైకోర్టు బాధ్యత. ఒకవేళ కోర్టులో న్యాయపాలన సరిగ్గా కొనసాగించకపోతే లేదా న్యాయాన్ని రక్షించకపోతే, అది మన దేశ న్యాయ వ్యవస్థకే ఇబ్బంది ఏర్పడుతుంది" అని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది.



# బాన పొట్ట కరగాలంటే అవిసె గింజలు ఇలా తినండి..

మీరు తినే కూరగయాలు, పండ్ల సలాడ్స్‌లో కూడా అవిసె గింజలను యాడ్ చేసుకోవచ్చు. అవిసె గింజలు యాడ్ చేసిన సలాడ్స్ తింటే జీర్ణ సమస్యలు రావు. బరువు తగ్గొచ్చు. అవిసె గింజల నూనెలో ఆల్ఫా లినోలెనిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు నియంత్రణలో సహాయపడుతుంది. వంటల్లో, సలాడ్స్‌లో ఈ నూనెను యాడ్ చేసుకోవచ్చు. అవిసె గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, లిగ్నాన్స్, ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా లభిస్తుంది. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అవిసె గింజలు తినడం వల్ల సులభంగా బరువు తగ్గొచ్చు. అవిసె గింజలతో తయారు చేసిన టీ తాగడం వల్ల బెల్లీ ఫ్యాట్ వేగంగా కరుగుతుంది. ఫ్లాక్స్ సీడ్స్, దాల్చిన చెక్క, తేనెతో ఈ టీ తయారు చేస్తారు. ఉదయాన్నే మేల్కొన్న వెంటనే అవిసె గింజల నీటిని తాగండి. వారానికి రెండు లేదా మూడు సార్లు అవిసె గింజల నీటిని తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అవిసె గింజలను వివిధ రకాల స్మూతీల్లో యాడ్ చేసుకోవచ్చు. స్మూతీల్లో అవిసె గింజలు కలిపి తీసుకోవడం వల్ల కడుపు నిండిన ఫీల్ వస్తుంది. దీంతో బరువు తగ్గేందుకు, పొట్ట కరిగేందుకు అవకాశం లభిస్తుంది. పెరుగులో అవిసె గింజలు యాడ్ చేసి తినడం వల్ల బరువు తగ్గొచ్చు. ఈ రెండిటీని కలిపి తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. దీంతో కేలరీలు వేగంగా బర్న్ అవుతాయి. కొవ్వు కరుగుతుంది. మీరు తినే కూరగయాలు, పండ్ల సలాడ్స్‌లో కూడా అవిసె గింజలను యాడ్ చేసుకోవచ్చు. అవిసె గింజలు యాడ్ చేసిన సలాడ్స్ తింటే జీర్ణ సమస్యలు రావు. బరువు తగ్గొచ్చు. అవిసె గింజల నూనెలో ఆల్ఫా లినోలెనిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది బరువు నియంత్రణలో సహాయపడుతుంది. వంటల్లో, సలాడ్స్‌లో ఈ నూనెను యాడ్ చేసుకోవచ్చు. ఫ్లాక్స్ సీడ్ బాల్స్ తినడం వల్ల శరీరానికి కావాల్సిన శక్తి లభిస్తుంది. ఇవి బరువు తగ్గడానికి సాయపడతాయి. ఫ్లాక్స్ సీడ్ బాల్స్ తింటే జీర్ణ సమస్యలు తగ్గుతాయి. వేయించిన అవిసె గింజలు తినడం వల్ల రుచితో పాటు ఆరోగ్యం లభిస్తుంది. వేయించిన ఫ్లాక్స్ తినడం వల్ల పొట్ట వేగంగా కరుగుతుంది.

## రాత్రిపూట మజ్జిగ తాగితే సన్నబడతారా?



మజ్జిగ అనేది ప్రాచీన కాలం నుంచి ఆరోగ్యానికి మేలు చేసే పానీయంగా ప్రసిద్ధి చెందింది. ఇందులో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ దీ2, దీ12, అలాగే పొటాషియం, ఫాస్ఫరస్, జింక్, అయోడిన్, ప్రోబయోటిక్స్ వంటి పుష్కలమైన పోషకాలు ఉంటాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలుగా పరిగణించబడతాయి. ప్రోబయోటిక్స్ పేగుల ఆరోగ్యానికి తోడ్పడతాయి. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ శరీరంలో మంచి బ్యాక్టీరియాను పెంపొందించి, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. దీని వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది, ఇన్‌ఫెక్షన్లకు తట్టుకోగల శక్తి పెరుగుతుంది. మజ్జిగలో ఉన్న కాల్షియం మరియు ప్రోటీన్ ఎముకలకు బలం ఇస్తాయి. దీనివల్ల ఒస్టియోపోరోసిస్ వంటి ఎముకల సమస్యలకు దూరంగా ఉండవచ్చు. మజ్జిగను రోజూ తీసుకోవడం ద్వారా శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. పలువురు నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాత్రిపూట నిద్రకు ముందు మజ్జిగ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయి. మజ్జిగలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం శరీరాన్ని రిలాక్స్ చేసి, మంచి నిద్రకు తోడ్పడుతుంది. దీని వల్ల నిద్రలేమి సమస్య తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునేవారు రాత్రిపూట మజ్జిగ తీసుకుంటే, దానిలోని ప్రోటీన్ మరియు కాల్షియం వలన ఎక్కువసేపు ఆకలి వేయదు. ఇది రాత్రుళ్లు అనవసరంగా తినకుండా అడ్డుకుంటుంది. అంతేకాదు, మజ్జిగ తాగిన తర్వాత కడుపు నిండినట్టు అనిపిస్తుంది, తద్వారా కలరీలు తగ్గిపోతాయి. వేసవి కాలంలో మజ్జిగ తాగడం శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించి, డీహైడ్రేషన్ నుండి రక్షిస్తుంది. వేసవిలో రోజుకు ఒకసారి మజ్జిగ తాగితే, శరీరానికి తడి, తేలికపాటి శక్తి లభిస్తుంది. మజ్జిగలో జీలకర్ర, నల్ల మిరియాలు కలిపి తీసుకుంటే జీర్ణక్రియ బాగా మెరుగవుతుంది. ఇది వాంతులు, అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మెటాబాలిజాన్ని పుంజించటం ద్వారా బరువు తగ్గించడంలో కూడా ఇది ఓ అద్భుతమైన సహాయకారి. రోజూ మజ్జిగను మన ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యానికి అనేక లాభాలు పొందవచ్చు. ముఖ్యంగా రాత్రిపూట తగిన మోతాదులో తీసుకుంటే నిద్ర, బరువు తగ్గింపు, జీర్ణక్రియ వంటి విషయాల్లో ఎంతో మేలు జరుగుతుంది. అయితే, ఏ ఆహారాన్ని అయినా పరిమితిగా, సరైన సమయానికి తీసుకోవడమే ఉత్తమం.

## గర్భిణీలు కొబ్బరి నీళ్లు తాగితే?



గర్భధారణ సమయంలో కొబ్బరి నీళ్లు అమృతంగా పనిచేస్తాయి. గర్భిణీలు డైలీ కొబ్బరి నీళ్లు తాగితే ఎన్నో అనారోగ్య సమస్యలు నయం అవుతాయి. కొబ్బరి నీరు పోషకాల నిల్వ. ఇందులో మెగ్నీషియం, కాల్షియం, విటమిన్లు, ఫైబర్, యాంటీ-ఆక్సిడెంట్లు మొదలైనవి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీని వినియోగం తల్లి, గర్భంలో పెరుగుతున్న బిడ్డ ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుంది. కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల శిశువుకు అవసరమైన పోషకాలు లభిస్తాయి. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా అనారోగ్యానికి గురవుతారు. వాంతులు మొదలైన సమస్యలతో బాధపడుతుంటారు. ఇలాంటి సమయంలో కొబ్బరి నీరు శరీరానికి బలాన్ని ఇస్తుంది. దీంతో పాటు ఇది మహిళల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలసట, బలహీనత మొదలైన సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. గర్భధారణ సమయంలో మహిళల్లో మలబద్ధకం సమస్య చాలా సాధారణం. ప్రతిరోజూ కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. కొబ్బరి నీరు మీ జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. కొబ్బరి నీళ్లు మహిళల శరీరంలో డీహైడ్రేషన్ సమస్యను నివారిస్తుంది. డీహైడ్రేషన్ వల్ల తలతిరుగుడు, తలనొప్పి మొదలైన సమస్యలు వస్తాయి. కొబ్బరి నీళ్లు క్రమం తప్పకుండా తీసుకుంటే ఈ సమస్యలు అదుపులో ఉంటాయి. అలాగే, శరీరం డీటాక్సిఫై అవుతుంది. ఇది మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కడుపులో గ్యాస్, పుల్లని త్రేనుపు, ఆమ్లత్వం మొదలైన సమస్యలు ఉన్న గర్భిణీ స్త్రీలకు కూడా కొబ్బరి నీళ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇది కడుపులో ఆమ్లం ఏర్పడకుండా నిరోధిస్తుంది. మీరు గర్భధారణ సమయంలో రక్తపోటును నియంత్రించాలనుకుంటే, కొబ్బరి నీరు తీసుకోవడం వల్ల మీకు ప్రయోజనం ఉంటుంది. కొబ్బరి నీటిలో పొటాషియం ఉందని, ఇది గర్భధారణ సమయంలో అలసటను తగ్గిస్తుందని మీకు తెలియజేద్దాం.

# దానిమ్మ రోజూ తింటే ఆరోగ్యానికి మంచిదా?



దానిమ్మ ఆరోగ్యానికి వరం లాంటిది. ఈ పండును ఆహారంలో చేర్చుకుంటే ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. రక్త లోపం ఉన్నవారికి దానిమ్మ దివ్యఔషధంగా పనిచేస్తుంది. క్యాన్సర్ సహా ఎన్నో వ్యాధులను ఇది నయం చేస్తుంది. దానిమ్మ పండు రుచికరమైనది మాత్రమే కాదు.. ఆరోగ్యానికి కూడా ఒక నిధి లాంటిది. దానిమ్మతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. దానిమ్మలో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి ఒక వరం లాంటివి. అవి ధమనులలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. దానిమ్మను క్రమం తప్పకుండా తినడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి గుండె జబ్బుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది. దానిమ్మలో కనిపించే పాలీఫెనాల్స్ మెదడుకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అవి మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా వయసు పెరుగుతున్న వారికి, దానిమ్మ వినియోగం అల్జీమర్స్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అనేక అధ్యయనాలు దానిమ్మలో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయని తెలిపాయి. దానిమ్మలో ఉండే కొన్ని ఎంజైమ్‌లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా ప్రోస్టేట్, రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో దానిమ్మ చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. దానిమ్మ ఫైబర్ యొక్క అద్భుతమైన మూలం. ఫైబర్ సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరంగా ఉంచుతుంది. కడుపును ఆరోగ్యంగా ఉంచుతుంది. మీకు ఏవైనా జీర్ణ సమస్యలు ఉంటే, దానిమ్మ తినడం మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ ఐరన్‌కు మంచి మూలం. రక్తహీనత ఉన్నవారికి.. అంటే

# అలీ బాబా నలభై దొంగలకు కేసీఆర్ కుటుంబానికి తేడా లేదు

కానీ వాళ్ళంతా ప్రతివ్రత లేరు అన్నట్టు మాట్లాడుతున్నారు

కేసీఆర్ కుటుంబం అవినీతికి ప్రొఫెసర్లు

ఖజానా దోచేయడం ఎలా అనే దాంట్లో ఎక్స్ పర్ట్ లు కేసీఆర్ కుటుంబ సభ్యులు

అడ్డంగా దోచి..నంగా నాచి మాటలు మాట్లాడుతున్నారు

దొంగలముటలోని సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మరీ సుద్దపూస మాటలు

కొత్త ప్రభాకర్ రెడ్డి నువ్వు నీ ఆస్తి పంచు.. మొగోడివ్ అనిపించుకో

దొంగలు మీరు.. నిందలు మాకా..?

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి




**హైదరాబాద్ :** రాష్ట్రాన్ని దొరికిందల్లా అంచనాలకు లేకుండా దోసేశారు కేసీఆర్ కుటుంబం అని,అలీ బాబా నలభై దొంగలకు కేసీఆర్ కుటుంబానికి తేడా లేదు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గ రెడ్డి విమర్శించారు.శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లడుతు దొంగలముటలోని సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి వాళ్ళంతా ప్రతివ్రత లేరు ప్రతివ్రత లేరు అన్నట్టు మరీ సుద్దపూస మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసారు.. కేసీఆర్ కుటుంబం అవినీతికి ప్రొఫెసర్లని, అవినీతిని ఏలా చేయాలో నేర్పడం లో వారు దిట్ట అన్నారు. ఖజానా దోచేయడం ఎలా అనే దాంట్లో ఎక్స్ పర్ట్ లు కేసీఆర్ కుటుంబ సభ్యులుఅడ్డంగా దోచి..నంగా నాచి మాటలు మాట్లాడుతున్నారు దొంగలముటలోని సభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి మరీ సుద్దపూస మాటలు విని కార్యకర్తల మీటింగ్ లో ఎమోషన్ అయ్యా.. అది నా బలహీనత అని,కొత్త ప్రభాకర్ రెడ్డి..నా క్యారెక్టర్ ను అంచనా వేయలేవు,జగ్గారెడ్డి గురించి ఎవరిని అడిగినా చెప్తారు నా క్యారెక్టర్...నీ క్యారెక్టర్ కి తేడా చాలా ఉంది నీ దగ్గర ఉన్నంత ఆస్తి నాకు ఉంటే... రైతులకు పంచె వాణ్ణి అని అన్నారు.నా టైం బాగుంది వెయ్యి కోట్లు సంపాదించినా... జనం కి పంచుతానీవెంత...నీ జీవితం ఎంత.. నా వెంట్రుక కు కూడా పనికి రావు నువ్వు కొత్త ప్రభాకర్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో జగ్గారెడ్డి ఫైర్ ఐనారు.నీవెంత... నీ జీవితం ఎంత..?నా వెంట్రుక కు కూడా పనికి రావు నువ్వు.మంత్రులు ప్రజలకు ఏదైనా చేద్దాం అంటే డబ్బులు ఎక్కడ ఉన్నాయి...మొత్తం నాకేశారు..నాశనం చేశారుజగ్గారెడ్డి గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడు. గరిబుల చుట్టూ నేను తిరుగుత . ప్రభాకర్ రెడ్డి చుట్టూ ఎవరు తిరుగుతరు. కేసీఆర్ కి పైసలు ఇవ్వాలి... బి ఫార్మ్ తెచ్చుకోవాలి ప్యాకేజీ ఇవ్వాలి బీ ఫారం తెచ్చుకోవాలి నువ్వు నేను నీలాగా ప్యాకేజీ లీడర్ కాదు నీ తిరుగ బి ఫార్మ్ కొనుక్కొని వచ్చిన నాయకుణ్ణి కాదుఅలీబాబా 40 దొంగల్లో ప్రభాకర్ ఒకడుకాళేశ్వరం లక్ష కోట్లలో 30 శాతం వేసుకున్న.. 30 వేల కోట్లు తినేసి ఉంటారుహరీష్ రావు ప్రాజెక్టు దగ్గర అందుకే పడుకున్నాడుదమ్ముందా ప్రభాకర్ రెడ్డి సమాధానం చెప్పు అని అవాల్ విసిరారు. దొంగలు మీరు.. నిందలు మాకా..?ఫాల్త్ మాటలు మాట్లాడుతున్నావుమీ పార్టీ తిరుగ మాది ప్రైవేటు కంపెనీ అనుకున్నావా..?ఔటర్ లీజుకు ఇచ్చి అందులో కొడితివిఅప్పులు తెచ్చి... అప్పుల్లో కూడా కమిషన్ కూడా కొట్టేశారుఎవ్వడు అట్లా చేయడు...కానీ ఃఖీూ వాళ్లు చేశారుఇసుక మాఫియం..అడ్డగోలుగా సంపాదించారు. లిక్కర్...పెద్దమ్మ గుడి కమాన్ నుండి మొదలుపెడితే మాదాపూర్ దాకా రోడ్డుకు లెఫ్ట్.. రైట్ రాత్రి 2 గంటల వరకు లొల్లి. పబ్బు.. లిక్కర్ దందా నే . నేను పోలీసులను అడిగితే కేటీఆర్ బావమరిది....సంతోష్ లది అని చెప్పారు రోడ్డుకు లెఫ్ట్ కేటీఆర్ బామ్మర్ది .. రైట్ సంతోష్ సుట్టాలది దందా..? నువ్వు మొగోడివ్ ఐతే....దీనిపై మాట్లాడు . కేసీఆర్ నీ తిట్టాలని లేకుండే ఇవాళ . కానీ ప్రభాకర్ రెడ్డి నన్ను తిట్టి... కేసీఆర్ నీ తిట్టించావు.కేసీఆర్ కూతురు ది పెద్ద దుకాణం . డిల్లీ లో దుకాణం తెరిచింది . కేజ్రీవాల్ కథ ముగించేసింది . డాన్ ల కంపనీ అయ్యింది కేసీఆర్ కుటుంబం అంత కాంగ్రెస్ వాళ్ళు దోచుకోవడానికి ఏముంది... ఏం మిగిల్చిందు కేసీఆర్భూ కబ్జా లో కేసీఆర్ కుటుంబం ఎక్స్ పర్ట్. చెరువులు కూడా మిగిల్చలేదు. రేవంత్ రెడ్డి నీ ఎంత సతాయించారు ఈ కొడుకులు . రేవంత్..జగ్గారెడ్డి ఇద్దరిని సతాయించారు కేసీఆర్ . మేము ఇద్దరం కేసీఆర్ కుటుంబానికి ...... కాబట్టు . రేవంత్ అలా చేస్తే హార్ట్ ఎటాక్ లు వస్తాయిరేవంత్ రెడ్డి బెడ్ రూం లకు జోరించారు పోలీసుల నీ ఇంట్లో పోలీసులు జొర్రితే ఎట్లా ఉండేది మీకు. కేసీఆర్ చేసిన దౌర్జన్యం లో రేవంత్ జీరో కూడా చేయడం లేదు . రేవంత్ మిమ్మల్ని కొడుతున్నాడా...తిడుతున్నాడా..? కొత్త ప్రభాకర్ రెడ్డి నువ్వు నీ ఆస్తి పంచు.. మొగోడివ్ అనిపించుకో నేను పంచడం లో మొగొన్ని కేసీఆర్ అరాచకాలు బయటా పెట్టాలని రేవంత్ ఆలోచన కాంగ్రెస్ లైన్ అది బీజేపీ వాళ్ళ మాటలు పట్టించుకోవద్దు . సమస్త మతాల కాపాడేది రాహుల్ గాంధీ కుటుంబం గాంధీ కుటుంబం నీ బీజేపీ వెంట పడుతూనే ఉంది కరెన్సీ మీద గాంధీ బొమ్మ లేకుండా చేయాలి అనేది బీజేపీ లైన్ బీజేపీ వాళ్ళది అంత బ్లాక్ మెయిల్ దందా ఎవడు ఎప్పుడూ దొరుకుతాడా అని చూస్తారు

# భవిష్యత్తులో రాష్ట్రంలో దేశంలో కెసిఆర్ కీలకపాత్ర పోషిస్తారు

**వనపర్తి :** అచ్చంపేట నియోజవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ విస్తృత సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.సి.ఆర్ 25ఏండ్ల ప్రస్థానంలో ఎన్నో అవమానాలు,ఓడిదుడుకులు,రాజకీయ సంక్షోభాలు తట్టుకొని తెలంగాణ ప్రయోజనాలు కాపాడుతూ పార్టీని ఆకాశమంత ఎత్తులో నిలిపారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఓడిదుడుకులు ఉంటాయని అంతమాత్రానికి భయపడిపోయి పార్టీని వీడితే వారూ రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నట్లే అని స్పష్టం చేశారు. పార్టీని కాపాడేది కార్యకర్తలు మాత్రమే నాయకులు కాదని కార్యకర్తల బలమే పార్టీకి శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. అచ్చంపేట నాయకులు,కార్యకర్తలు స్ఫూర్తిని చాటినారని స్వచ్ఛందంగా సమావేశం పెట్టుకొని ఎవ్వరు వెళ్ళినా మాకు కె.సి.ఆర్ నాయకత్వమే శిరోధార్యం అని చెప్పి నిలబడ్డారాని ప్రశంసించారు. త్వరలో మరిన్ని సమావేశాలు,శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి ఒక్కో మండలం ఒకరం ఇంచార్జ్ తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తామని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని రైతు భరోసా, రైతు రుణ మాఫీ,రైతుకూలీలకు రైతు భరోసా,అత్తకూడలకు 2500, పింఛన్లు 4000అంటే నమ్మి ఆశపడ్డారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొత్తవి ఇచ్చేవి దేవుడు ఎరుగు ఉన్న సంక్షేమ పథకాలు తొలగించారని,600రోజులలో రైతులు 600మంది ఆత్మహత్యలు చేసుకున్నారని విమర్శించారు. కృష్ణా, గోదావరి నది జలాలు సముద్రములో



వృథాగా పోతుంటే నిలువరించలేని రేవంత్ సర్కార్ సన్నాసి సర్కార్ అని ఘాటుగా విమర్శించారు. యూరియా కొరత,కరెంట్ కోత,కొనుగోలు కోతలతో రేవంత్ కోతల పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. ఒక్క నాయకుడు పోతే వందలాది నాయకులను తయారు చేసే సత్తా కె.సి.ఆర్ కి ఉందని,నాయకులు కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా పని చేయాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశములో మాజీ ఎమ్మెల్యే మర్రి.జనార్ధన్ రెడ్డి అధ్యక్షత వహించగా జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్దూరు మండలంలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మిక పర్యటన

**సిద్దిపేట :** మద్దూరు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెంటెన్స్ రిజిస్టర్ వెరిఫై చేసి మెడికల్ ఆఫీసర్ డా. రజిత లీవ్ లెటర్ జిల్లా వైద్య శాఖ అధికారులకు పంపించి సెలవు తీసుకున్నట్లు తెలపగా డిప్యూటీ డి ఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ లో మాట్లాడి నిజనిర్ధారణ చేసి అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. ఓపి రిజిస్టర్ వెరిఫై చేస్తూ మెడికల్ ఆఫీసర్ మాత్రమే ఓ పి రిజిస్టర్ రాయాలని నర్సులు రాస్తూ మీరే మెడిసిన్ లు ఇవ్వకూడదని హెచ్చరించారు. ఆయుష్ డాక్టర్ నాజ్య తో మాట్లాడుతూ మండలంలో చేస్తున్న ఆక్టివిటీస్ గురించి అడిగారు. ల్యాబ్ గదినీ వెరిఫై చేస్తూ రోజు వారిగా ఎన్ని పరీక్షలు నిర్వహిస్తారనీ ఆరా తీశారు. స్టోర్ గదిలో పరిశీలిస్తూ పలు రకాల మెడిసిన్ లను చెక్ చేశారు కాలం చెల్లిన మెడిసిన్ లను వాడకూడదని ఎల్లప్పుడూ పరిశీలిస్తూ ఉండాలని ఆదేశించారు.మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 21 ఇండ్లు శాంక్షన్ కి 21 గ్రౌండింగ్ అయ్యాయని ఏం పి ఓ కలెక్టర్ కి తెలిపారు. నిర్మాణంలో ఉన్న చిలుక లక్ష్మి ఇంటిని పరిశీలిస్తూ ఇంజనీర్ అధికారులు బేస్ మెంట్ పూర్తయిన ఫోటోలు తీసుకున్న పేమెంట్ రాలేదని అడగ్గా ఏలాంటి సాంకేతిక సమస్యలు లేకుంటే అతి త్వరలో మీ అకౌంట్లో జమవుతాయని తెలిపారు. మోతే చంద్రమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తూ బేస్మెంట్ పూర్తి మొదటి విడత పేమెంట్ వచ్చినట్లు కలెక్టర్కు తెలిపారు. ఇంటి నిర్మాణం వేగంగా పూర్తి చేసి గృహప్రవేశం



చేయాలని సూచించారు.మండలంలోని లద్నూరు గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనికి చేశారు. మధ్యాహ్నం 12:00 గంటలు అయిన కూడా పిఎచ్ సి లో డాక్టర్ సుదీర్ రాజు తప్ప డాక్టర్లు అర్జున్ రాజు, మహేందర్ లు గైర్హాజరు పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ కంటి వైద్య డాక్టర్ భాస్కర్ రెడ్డి రిజిస్టర్ లో సంతకం పెట్టీ ఫీల్డ్ లో వెళ్లినట్లుగా తెలపగా ఫోన్ వీడియో కాల్ లో ఫీల్డ్ లో లేకుండా బయట ఉన్నట్లు గమనించి ఆగ్రహం వ్యక్తం చేశారు. డిఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ చేసి గైర్హాజరైనా డాక్టర్లు, కంటి డాక్టర్ పైన విచారణ జరిపి కఠిన యాక్షన్ తీసుకోవలసిందిగా అలాగే ఇద్దరు స్టాఫ్ నర్సు డిప్యూటేషన్ లు రద్దు చెయ్యాలని డిఎంఅండ్ఎచ్ఓ కీ ఫోన్ చేసి ఆదేశించారు. గ్రామస్తులు గ్రామంలో ఫైలేరియా బారిన పడిన వారి సంఖ్య పెరుగుతున్నందున ఫైలేరియా క్యాంపు నిర్వహించాలనీ కలెక్టర్ ని కోరగా వెంటనే స్పందించి ఫైలేరియా క్యాంపు తప్పనిసరిగా పెట్టిస్తానని పిహెచ్సిలో ఫైలేరియాకు సంబంధించి మందులు అందుబాటులో ఉంటాయని హామీ ఇచ్చారు. 24/7 అందుబాటులో ఉండాలని బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని పలువురు గ్రామస్తులు కలెక్టర్ కి పిటిషన్ అందజేశారు. వైద్యం చేయడం లో నిర్లక్షం వహిస్తే సహించేది లేదని తప్పకుండా యాక్షన్ తీసుకుంటానని గ్రామస్తులకు కలెక్టర్ తెలిపారు. అలాగే పిఎచ్ సి లో మేజర్- మైనర్ రిపేర్లు వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.మద్దూరు మండలం తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి అప్లికేషన్లో డిస్పోజల్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏలాంటి కేసులు పెండింగ్లో ఉన్నాయో ఆన్లైన్లో పరిశీలించారు. డిస్పోజల్ ప్రక్రియ వేగంగా చేయాలని తాసిల్దార్ ను ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసిల్దార్ రహీమ్, ఏంపిఓ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు

## వంతెన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల :** మండలం సంగేమ్ ఏకిన్పూర్ గ్రామాల మధ్యలో వాగు పై గత ప్రభుత్వం వంతెన నిర్మాణం పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి నాసిరకం నిర్మాణానికి పూనుకుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు .. గతంలో అసంపూర్తి నిర్మాణం చేయడం సమీపంలోనే అశాస్త్రీయంగా చెక్ డ్యాములు నిర్మించడం వల్ల నిర్మాణం పూర్తికాకముందే పిల్లర్ కృంగిపోయిందని ఇకముందు ఇలాంటి వి జరగకుండా చూడాలని కృష్ణారావు అన్నారు.ఇలాంటి అవకతవకలు జరగకుండా ఉండాలని రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి కోసం కోటిన్నర రూపాయలు మంజూరు చేసిందని కృష్ణారావు అన్నారు.. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కాకుండా నిజాయితీగా పని చేయాలని అధికారులను కోరారు..

## కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛత బంధన్ - స్వచ్ఛ రాఖీ

**కోరుట్ల:** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదేశాల మేరకు పట్టణంలో కల్లూరు రోడ్ లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు, మెప్మా సిబ్బంది తమ వంతు బాధ్యతగా పరిసర ప్రాంతాలలో ఉన్న దుకాణాలకు వెళ్లి దుకాణదారులకు రాఖీలు కట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని వారికి అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ నిషేధిస్తామని వారిచే వాగ్దానాలు చేపించారు.ఈ సంధర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్, మేనేజర్ శ్రీనివాస్,డి.ఈ సురేష్, అకౌంటెంట్ ఆఫీసర్ శివ కుమార్ లకు స్వచ్ఛ రాఖీ కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్ల మున్సిపల్ పరిధిలో పూర్తిస్థాయిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించాలన్నారు. ప్రతి ఒక్క దుకాణదారుడు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో అట్టి దుకాణం పై జరిమానాలు విధించబడతాయిని కమిషనర్ హెచ్చరించారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో శ్రావణమాస వేడుకల్లో వరలక్ష్మి వ్రతాలు

**కోరుట్ల :** పట్టణంలోని ఆదర్శ నగర్ లోని శ్రీ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణమాస వేడుకల్లో భాగంగా అమ్మవారికి వరలక్ష్మి వ్రతాలు ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్యులు మాట్లాడుతూ శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం వరలక్ష్మి దేవత విష్ణు మూర్తి భార్య హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని కొలుస్తారు.. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు.. ముఖ్యంగా మంచి భర్త కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద భూమి శిక్షణ ప్రేమ కీర్తి శాంతి సంతోషం శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం మిగిలిన లక్ష్మి పూజల కంటే వరలక్ష్మి పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం శ్రీహరికి ఇష్టమైన పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో ఈ వ్రతం చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు.. సర్వ మంగళ సంప్రాప్తి కోసం సకలాభీష్టాల కోసం నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు.. అనంతరం ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రావణ మాస వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు బూరుగు రామస్వామి గౌడ్ సుభద్ర దంపతుల తోపాటు ఎలిశెట్టి భూమారెడ్డి, ముత్యాల గంగాధర్, చౌటుకురి అంజయ్య, పురుషోత్తం, కోటగిరి మహేష్ ,ఇల్లెందుల వెంకట్రాములు, వెంకటేశ్వరరావు, చిలుక గంగాధర్, భూమయ్య, చందు శ్రీనివాస్, శేఖర్, మనోహర్, సతీష్ అర్చకులు ఇందుర్తి మధుసూదనాచారి, శ్రీ పెరుంబుదూరి శ్రీనివాసా చార్య, భక్తులు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సృష్టి కేసులో తీగ లాగితే డొంక కదులుతుంది!

**హైదరాబాద్ :** సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో రోజుకో సంచలన విషయం వెలుగులోకి వస్తుంది, ఇప్పటికే ఈ కేసులో అరెస్టు అయిన వారి సంఖ్య 24 కు చేరింది, పోలీసులు దర్యా ప్తును మరింత ముమ్మరం చేశారు విచారణలో భాగంగా అక్రమాల సృష్టికి కారకురాలైన ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత నుంచి తాజాగా కీలక విషయాలు రాబట్టారు. వైద్య వర్గాల్లో సృష్టి, ఫెర్టిలిటీ కేసు మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు వేగం పెంచింది. తాజాగా ఈ కేసులో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ హాస్పిటల్ కేజీహెచ్,కు చెందిన ఇద్దరు వైద్యులను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ వాసుపల్లి రవి కుమార్, ప్రసూతి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషాదేవి ఉన్నారు. ఇక వాసుపల్లి రవి కుమార్ మాజీ ఎమ్మెల్యే తమ్ముడు కావడంతో ఈ కేసులో మరో రాజకీయ కోణాన్ని తీసుక రాబోతుంది.ఇదివరకు ఇదే కేసులో అరెస్టయి, బెయిల్ పై విడుదలైన డాక్టర్ విద్యాలత కూడా కేజీహెచ్ పిల్లల విభాగంలో పనిచేశారు. ఈ వైద్యులు కేజీహెచ్‌లో విధులు నిర్వహిస్తూనే 'సృష్టి' ఫెర్టిలిటీ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేవారని ఆరోపణలు ఉన్నాయి. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఈ అరెస్టులపై తనకు వివరాలు తెలియవని తెలిపారు. డాక్టర్ వాసుపల్లి రవి కుమార్ గత మూడు రోజులుగా సెలవులో ఉన్నట్లు సమాచారం.ఇక మరో వైపు, ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రతతో సంబంధాలు కలిగి ఉన్న ఇద్దరు వైద్యులు డాక్టర్ రమ్య, డాక్టర్ రవిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు ఈ కేసులో అరెస్ట్ అయిన వారి సంఖ్య 28కి చేరింది. దర్యాప్తులో బయటపడ్డ వివరాల ప్రకారం, సరోగసి పేరుతో డాక్టర్ నమ్రత ఇప్పటి వరకు సుమారు 50 మంది బాధితుల వద్ద నుంచి రూ.20 కోట్లకు పైగా వసూలు చేశారు. మరో కీలక నిందితురాలు సంతోషి ఏజెంట్ల ద్వారా 18 మంది శిశువులను సేకరించినట్లు తేలింది.ముఖ్యంగా గిరిజన మహిళలను ప్రలోభపెట్టి వారి నుంచి శిశువులను రూ.5 లక్షలకు కొనుగోలు చేసి, తమ క్లయింట్లకు ఒక్కో శిశువును రూ.50 లక్షలకు విక్రయించినట్లు వెల్లడైంది. మొత్తం 80 మంది పిల్లలను అమ్మిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో పోలీసులు డాక్టర్ నమ్రత బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేశారు. తల్లులను గుర్తించి శిశువులను తిరిగి వారికి అప్పగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

## నిమిషాంబికా ఆలయంలో వరలక్ష్మి వ్రతాలు

**మేడ్చల్ :** బోడుప్పల్ నింషాంబిక దేవాలయంలో శ్రావణ శుక్రవారం విశేష పూజలు నిర్వహించి బంగారు వస్త్రంతో అమ్మవారిని అలంకరించామని ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా ప్రతి శుక్రవారం అమ్మవారికి పూజలు నిర్వహిస్తామని,ఇది మూడవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా విశేష పూజలు నిర్వహించామని తెలిపారు. వచ్చే శుక్రవారం 56 రకాల స్వీట్ తో మహా నైవేద్య కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.17 వ తేదీ లక్ష గాజుల పూజా కార్యక్రమం ఉంటుంది.చివరి శుక్రవారం 60 సంవత్సరాల ముత్తైదులకు సుమంగళి పూజ,సాయంత్రం మహా మంగళ హారతి కార్యక్రమం నిర్వహిస్తామని, భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులతో అష్ట ఐశ్వర్యాలు కలగాలని కోరారు. ప్రతి శుక్రవారం అన్న వితరణ కార్యక్రమం నిర్వహిస్తూ సుమారు 2000 మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. మాతా నిమిషాంబిక అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు.

# ఈ వ్యాధులకు కొత్తిమీర మందు!



కొత్తిమీరను వినియోగించడం చాలా సులువు. నేరుగా ఆకులు తినొచ్చు. ప్రతి కూరపై నుంచి జల్లుకోవచ్చు. కొత్తిమీర రైస్ చేసుకోవచ్చు. మజ్జిగలో కలుపుకొని తాగొచ్చు. రసంగా తాగొచ్చు. గ్యాస్, కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలు ఉన్న వారికి కొత్తిమీర రసం వాటి నుంచి ఉపశమనం ఇస్తుంది. కొత్తిమీర ఆకులను కషాయంగా చేసి పుక్కిలిస్తే చిగుళ్ల నొప్పులు, దంతాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మనం వంటల్లో చాలా రకాల ఆకుకూరలు ఉపయోగిస్తాము. వాటిలో అత్యంత ప్రత్యేకమైనది 'కొత్తిమీర ఆకు'. కొత్తిమీర ప్రతి ఆహారం రుచి, వాసనను పెంచుతుంది. ఈ ఆకులు రుచిని పెంచడమే కాకుండా మన శరీరానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఆయుర్వేదంలో కొత్తిమీరను ఔషధంగా పరిగణిస్తారు. కొత్తిమీరను అనేక సాంప్రదాయ వైద్య విధానాలలో కూడా ఉపయోగిస్తారు. కొత్తిమీర ఆకులలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిలో విటమిన్లు ౘా, జ, ఖ ఉంటాయి. ఇవి కళ్ళు, చర్మం, ఎముకలకు చాలా ముఖ్యమైనవి. దీనితో పాటు, ఫోలేట్, కాల్షియం, పొటాషియం, ఇనుము, మెగ్నీషియం వంటి మూలకాలు కూడా ఇందులో ఉన్నాయి. కొత్తిమీర జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఈ ఆకులను నమలడం లేదా వాటి నీరు త్రాగడం వల్ల గ్యాస్, అసిడిటీ మరియు మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీరలో ఉండే విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర రోగనిరోధక శక్తి బాగున్నప్పుడు, జలుబు, దగ్గు, జ్వరం వంటి కాలానుగుణ వ్యాధులు త్వరగా రావు. కొత్తిమీరలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ ఎ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేస్తుంది. కొత్తిమీర నీరు శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది కాలేయం, మూత్రపిండాలు సరిగ్గా పనిచేసేలా చేస్తుంది. కొత్తిమీరలోని ఫోలేట్ గర్భిణీ స్త్రీల మరియు వారి పుట్టబోయే బిడ్డ అభివృద్ధికి చాలా అవసరం. గర్భధారణ సమయంలో ఇది పోషకాలకు మంచి వనరుగా ఉంటుంది.

# వైట్ రైస్ కాకుండా మిల్లెట్స్ తింటున్నారా..?



మిల్లెట్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతుంది. ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాస సంబంధ సమస్యలు ఉన్నవారు మిల్లెట్స్ తినడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని పోషకాలు శ్వాస ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మధుమేహం, అధిక బరువు సమస్య కారణంగా ప్రస్తుతం చాలామంది వైట్ రైస్ బదులు మిల్లెట్స్ తీసుకుంటున్నారు. ముఖ్యంగా మార్కెట్లో రాగులు, జొన్నలు, సామలు, కొర్రలు, సజ్జలు, అరికెలు, ఊదలకు డిమాండ్ పెరిగింది. ఆరోగ్య నిపుణులు అభిప్రాయయం మేరకు ఈ మిల్లెట్స్ తినడం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని చెబుతున్నారు. మిల్లెట్స్‌లో ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. అందుకే ఇవి కొంచెం తిన్నా కూడా కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. దీంతో బరువు పెరగకుండా కాపాడుకోవచ్చు. మిల్లెట్స్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందువల్ల ఇవి తిన్నా కూడా రక్తంలో షుగర్ నెమ్మదిగా రిలీజ్ అవుతుంది. దీంతో డయాబెటిస్ ముప్పు నుంచి కాపాడుకోవచ్చు. మిల్లెట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీర కణాలు డ్యామేజ్ కాకుండా కాపాడుతాయి. అలాగే క్యాన్సర్ కణాల పెరుగుదల అడ్డుకుంటాయి. తద్వారా క్యాన్సర్ ముప్పు నుంచి కాపాడుకోవచ్చు. మిల్లెట్స్‌లో ఫైబర్, హెల్తీ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి రక్తనాళాల్లోని చెడు కొలెస్ట్రాల్ కరిగించి గుండెకు, గుండె నుంచి అవయనాలకు రక్తప్రసరణ మెరుగుపరుస్తాయి. తద్వారా గుండె సంబంధ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. మిల్లెట్స్‌లో కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి ఎముకల బలాన్ని పెంచుతాయి. దీంతో ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. మిల్లెట్స్‌లో సంపూర్ణ ఆరోగ్యానికి కావాల్సిన పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. తద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుకోవచ్చు. మిల్లెట్స్‌లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్, ఎసిడిటీ వంటి జీర్ణ సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతుంది. ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాస సంబంధ సమస్యలు ఉన్నవారు మిల్లెట్స్ తినడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనిలోని పోషకాలు శ్వాస ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# శరీరంలో ఈ సంకేతాలు కనిపిస్తున్నాయా?



మీకు ఉదయం పూట కొంచెం అలసట లేదా బలహీనత అనిపిస్తుందా? అయితే, దానిని అస్సలు విస్మరించవద్దు. కొన్నిసార్లు ఈ చిన్న సమస్యలు కూడా ఒక పెద్ద వ్యాధికి సంకేతం కావచ్చు. ఇది డయాబెటిస్ కు సంకేతం కావొచ్చు.. ఇది క్రమంగా శరీరాన్ని దెబ్బతీస్తుంది.. దాని లక్షణాలు ఉదయం మొదట కనిపించడం ప్రారంభిస్తాయి. అటువంటి పరిస్థితిలో, ఈ లక్షణాలను సకాలంలో గుర్తించి వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. చెడు జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్ల కారణంగా, మధుమేహం (డయాబెటిస్) కేసులు భారీగా పెరుగుతున్నాయి. ఈ వ్యాధి పిల్లల నుండి పెద్దల వరకు అందరినీ బాధితులుగా మారుస్తోంది. వాస్తవానికి ఇది ఎప్పటికి నయం కానీ చాలా ప్రమాదకరమైన వ్యాధి.. ఇది క్రమంగా శరీరాన్ని బలహీనపరుస్తుంది. దీనిని సకాలంలో గుర్తించకపోతే, ఇది తీవ్రమైన రూపాన్ని తీసుకోవచ్చు. చాలా మంది పరిస్థితి మరింత దిగజారే వరకు దాని లక్షణాలను తెలుసుకోలేరు. కానీ ఉదయం వేళ శరీరంలో మధుమేహానికి సంబంధించి కొన్ని ప్రారంభ సంకేతాలు కనిపిస్తాయని మీకు తెలుసా..? డయాబెటిస్ అనేది శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే ఒక దీర్ఘకాలిక వ్యాధి.. ఇది శరీరానికి తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేనప్పుడు లేదా ఇన్సులిన్ ను సరిగా ఉపయోగించలేనప్పుడు వస్తుంది. మీరు ప్రతి ఉదయం అలసిపోయి బలహీనంగా అనిపిస్తే.. అది ప్రమాద సంకేతం కావచ్చు. ఈ రకమైన లక్షణం మధుమేహాన్ని సూచిస్తుంది. ఉదయం శక్తి తక్కువగా ఉండటం అంటే శరీరంలో ఏదో సమస్య ఉందని అర్థం.. రక్తంలో అధిక చక్కెర స్థాయి కారణంగా, మీరు నీరసంగా లేదా శక్తి లేకపోవడంతో బాధపడవచ్చు. మీరు ఉదయం నిద్రలేవగానే చాలా దాహం వేస్తుందా..? లేదా మీ నోరు త్వరగా ఎండిపోతుందా? అయితే, ఇది కూడా రక్తంలో అధిక చక్కెరకు సంకేతం కావచ్చు. చక్కెర స్థాయి పెరిగినప్పుడు, మూత్రపిండాలు మూత్రం ద్వారా అదనపు గ్లూకోజ్‌ను బయటకు పంపడానికి ప్రయత్నిస్తాయి.. దీనివల్ల శరీరంలో నీరు లేకపోతుంది. ఉదయం నుండి మీకు చాలా దాహం వేస్తుంది.. అంతేకాకుండా మీ నోరు త్వరగా ఎండిపోవడం ప్రారంభమవుతుంది.

అధిక రక్తంలో చక్కెర కళ్ళను కూడా ప్రభావితం చేస్తుంది. రక్తంలో చక్కెర పెరగడం వల్ల, కొన్నిసార్లు మనం సరిగ్గా చూడలేము. మీకు అకస్మాత్తుగా అస్పష్టంగా కనిపించడం ప్రారంభిస్తే, మీ రక్తంలో చక్కెర స్థాయి పెరిగే అవకాశం ఉంది. అస్పష్టమైన దృష్టి సమస్యను విస్మరించడం ఆరోగ్యానికి ప్రమాదకరం.రక్తంలో అధిక చక్కెర స్థాయిలు మూత్రపిండాల ద్వారా ఎక్కువ నీటిని తొలగించడానికి కారణమవుతాయి.. దీని వలన తరచుగా మూత్ర విసర్జన జరుగుతుంది. తరచుగా మూత్ర విసర్జన చేస్తుంటే వైద్యులను సంప్రదించండి.. దీనితో పాటు, చేతులు లేదా కాళ్ళలో జలదరింపు లేదా చేతులు లేదా కాళ్ళు తిమ్మిరి.. అటువంటి లక్షణాలు డయాబెటిస్ సంకేతమని వైద్య నిపుణులు చెబుతున్నారు. మీరు ఉదయాన్నే ఈ లక్షణాలను చూస్తున్నట్లయితే.. వెంటనే వైద్యులను సంప్రదించి.. పరీక్షలు చేయించుకోండి..

# అతిగా తిన్నారో కష్టాలు తప్పవట!



భారతదేశంలో పెస్టిసైడ్స్ నిల్వలు ఎక్కువగా ఉండే పండ్లలో యాపిల్ ఒకటి. యాపిల్ పండ్లలో ఎక్కువగా డైఫినైల్‌అమైన్ అనే కెమికల్ ఉంటుంది. దాంతో ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉంది. అందుకే రోజుకు ఒకటి లేదా రెండు యాపిల్స్ తినటం ఆరోగ్యానికి మంచిదని, మేలు చేస్తుందని చెబుతున్నారు. వీటి కంటే ఎక్కువగా తింటే పైన చెప్పిన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. యాపిల్ పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. కానీ ఎక్కువగా తీసుకుంటే కడుపు ఉబ్బరం, మలబద్ధకం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. రోజుకు 20–40 గ్రా ఫైబర్ తీసుకుంటే సరిపోతుంది. యాపిల్ పండ్లలో కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి. అలాగే రక్తంలో షుగర్ లెవెల్స్ పెంచుతాయి. అందుకే ఎక్కువగా యాపిల్స్ తింటే డయాబెటిస్ ముప్పు పెరుగుతుందని నిపుణులు సూచిస్తున్నారు. యాపిల్‌లోని కార్బోహైడ్రేట్స్ శక్తిని ఇవ్వడంతో పాటు బరువు పెరగడానికి కారణమవుతాయి. అందుకే బరువు తగ్గాలనుకునే వారు యాపిల్ పండ్లు ఎక్కువగా తినకపోవడమే మంచిది. యాపిల్ పండ్లలో మాలిక్ యాసిడ్ ఉంటుంది. దీని ఆమ్ల స్వభావం వల్ల దంతాలపై ఎనామిల్ పొర దెబ్బతినే అవకాశం ఉంది. అందుకే దంత సమస్యలు ఉన్నవారు యాపిల్స్ ఎక్కువగా తినకూడదు. యాపిల్ పండ్లు జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవారు తినకపోవడమే మంచిది. వీటిలోని అధిక షుగర్ వల్ల తొందరగా జీర్ణం కాదు. దీంతో అజీర్ణం సమస్య ఏర్పడుతుంది. యాపిల్ పండ్లలో నేచురల్ షుగర్స్, కెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండెపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. అందుకే ఈ పండ్లు ఎక్కువగా తింటే గుండె సంబంధ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. యాపిల్ పండ్లు తినడం వల్ల కొంతమందికి నీరసంగా ఉంటుంది. తిన్న యాపిల్ సరిగా జీర్ణం కాకపోవడం వల్ల ఇలా జరుగుతుంది. అటువంటి సమస్య ఉంటే యాపిల్ పండ్లు తినకపోవడమే మంచిది. భారతదేశంలో పెస్టిసైడ్స్ నిల్వలు ఎక్కువగా ఉండే పండ్లలో యాపిల్ ఒకటి. యాపిల్ పండ్లలో ఎక్కువగా డైఫినైల్‌అమైన్ అనే కెమికల్ ఉంటుంది. దాంతో ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉంది. అందుకే రోజుకు ఒకటి లేదా రెండు యాపిల్స్ తినటం ఆరోగ్యానికి మంచిదని, మేలు చేస్తుందని చెబుతున్నారు. వీటి కంటే ఎక్కువగా తింటే పైన చెప్పిన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

## బిజినెస్

# దేశంలో డేటా భద్రతకు అయ్యే సగటు ఖర్చు రూ. 22 కోట్లు



దేశంలో డేటా ఉల్లంఘనలకు సంబంధించి కంపెనీలు చేసే ఖర్చు గణనీయంగా పెరిగిందని ఓ నివేదిక వెల్లడించింది. 2025లో సగటున ఒక్కో సంస్థ చేసే ఖర్చు 13 శాతం పెరిగి రూ. 22 కోట్లకు చేరుకుందని, గతేడాది ఇదే సమయంలో ఈ వ్యయం రూ. 19.5 కోట్లుగా ఉందని గురువారం ప్రకటనలో టెక్ దిగ్గజం ఐబీఎం తెలిపింది. అయితే, ఉల్లంఘనలు జరగకుండా డేటా భద్రత కోసం అయ్యే ఖర్చులు పెరిగినప్పటికీ, కృత్రిమ మేధ(ఏఐ) భద్రత ఇప్పటికీ బలహీనంగానే ఉందని ఐబీఎం నివేదికలో పేర్కొంది. ఫిషింగ్, వ్యక్తిగత సమాచారాన్ని సేకరించేందుకు మోసపూరిత మెసేజ్ లేదా మెయిల్ వంటి ఘటనలే ఎక్కువగా జరుగుతున్నాయని, మొత్తం సైబర్ దాడుల్లో వీటి వాటాయే 18 శాతం ఉందని నివేదిక తెలిపింది. దీని తర్వాత థర్డ్ పార్టీ అమ్మకాలు, సరఫరా హామీ మోసాలు 17 శాతం, వ్యవస్థలపై దాడి 13 శాతంగా ఉన్నాయి. దేశంలో రీసెర్చ్ రంగాలు ఇలాంటి డేటా ఉల్లంఘనలను ఎదుర్కొనేందుకు ఎక్కువ ప్రభావితం అవుతున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఈ రంగంలోని సంస్థలు దీనికోసం అత్యధికంగా రూ. 28.9 కోట్ల వరకు ఖర్చు చేస్తుండగా, రవాణా పరిశ్రమ రూ. 28.8 కోట్లు, పారిశ్రమ రంగం రూ. 26.4 కోట్లను ఖర్చు చేస్తున్నాయి. మరోవైపు, ఏఐ విస్తృతంగా వాడుకలో ఉన్న నేపథ్యంలో, దాదాపు 60 శాతం సంస్థలు ఇంకా ఏఐ పాలసీని సిద్ధం చేసుకోలేదని, కొన్ని కంపెనీలు అటువంటి పాలసీని అభివృద్ధి చేస్తున్న దశలో ఉన్నాయని నివేదిక తెలిపింది. చాలా కంపెనీలు మళ్లీ అవకాశం ఉండదనే హడావుడిలో ఏఐని ఉపయోగించడంపై దృష్టి సారించాయి కానీ ఏఐ భద్రత, పాలసీని దాటవేస్తున్నాయని అభిప్రాయపడింది. వ్యాపార కార్యకలాపాల్లో ఏఐని విరివిగా వాడుతున్నప్పటికీ, భద్రత, పాలసీ విషయంలో కంపెనీలు వెనుకబడిపోతున్నాయని ఐబీఎం ఇండియా, దక్షిణాసియా టెక్నాలజీ వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథ్ రామస్వామి అన్నారు.

## 'యూనివర్శల్ లైసెన్స్' పొందిన ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్




స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటివరకు ఈ విభాగంలో ఉన్న ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్(ఏయూఎస్ఎఫ్‌బీ) ఇకపై పూర్తిస్థాయిలో వాణిజ్య బ్యాంకుగా మారనుంది. దీనికి సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) ఏయూఎస్ఎఫ్‌బీకి యూనివర్శల్ లైసెన్స్ మంజూర్ చేసింది. దీంతో గత దశాబ్ద కాలంలోనే తొలిసారి ఈ లైసెన్స్ పొందిన బ్యాంకుగా నిలిచింది. దేశంలో పనిచేస్తున్న 11 చిన్న ఫైనాన్స్ బ్యాంకులలో అతిపెద్దదైన ఏయూ బ్యాంక్ గురువారం 'సూత్రప్రాయంగా' ఆమోదం పొందింది. ఇది బ్యాంకు ప్రయాణంలో ఒక మైలురాయిగా ఉండనుంది. దీనివల్ల దేశంలోని ఇతర చిన్న బ్యాంకులు కూడా పెద్ద బ్యాంకులుగా మారడానికి తలుపులు తెరుస్తుంది. ఇప్పటికే ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు కూడా యూనివర్శల్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. చివరిసారిగా 2014లో ఆర్‌బీఐ బంధన్ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ(ఇప్పుడు ఐడీఎఫ్‌సీ ఫస్ట్) బ్యాంకులకు ఈ తరహా బ్యాంకింగ్ లైసెన్స్ మంజూరు చేసింది. కేంద్ర బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం, కనీస నికర విలువ రూ. 1,000 కోట్లతో పాటు ఇతర నిర్దిష్ట ప్రమాణాలు కలిగి ఉన్న లిస్టెడ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు సాధారణ, కమర్షియల్ బ్యాంకుల తరహాలో సేవలందించేందుకు అర్హత సాధిస్తాయి.

## ఎల్ఐసి ఫలితాలు ఆకర్షణీయం




దేశంలోనే అతిపెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 4 శాతం వృద్ధితో రూ.10,957 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.10,544 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.1,14,230.23 కోట్ల నికర ప్రీమియం ఆదాయం చోటు చేసుకోగా.. గడిచిన క్యూ1లో 4.7 శాతం పెరిగి రూ.1,19,618.41 కోట్లకు చేరింది. కొత్త వ్యాపారం 20.75 శాతం పెరిగి రూ.1,944 కోట్లుగా నమోదయ్యింది. "ఏడాదికేడాదితో పోల్చితే నూతన వ్యాపారం భారీగా పెరిగింది. మరోవైపు వ్యయ నిష్పత్తి 10.47 శాతం తగ్గింది." అని ఎల్ఐసి సిఇఒ, ఎండి ఆర్ దొరైస్వామి తెలిపారు. 2025 జూన్ ముగింపు నాటికి ఎల్ఐసి ఆస్తుల నిర్వహణ విలువ (ఏయుఎం) 6.47 శాతం పెరిగి రూ.57.05 లక్షల కోట్లకు చేరింది. భారత స్థూల బీమా వ్యాపారంలో 63.51 శాతం మార్కెట్ వాటాతో ఈ రంగంలో ఆధిక్యతను కలిగి ఉన్నట్లు ఎల్ఐసి వెల్లడించింది. గడిచిన జూన్ త్రైమాసికంలో కొత్తగా వ్యక్తిగత సెగ్మెంట్‌లో 30,39,709 పాలసీలను విక్రయించింది. గతేడాది ఇదే త్రైమాసికంలోని 35,65,519 పాలసీలతో పోల్చితే 14.75 శాతం పెరుగుదల నమోదయ్యిందని ఎల్ఐసి తెలిపింది.

## జీవితకాల గరిష్ఠాలకు చేరిన బంగారం



దేశీయంగా మరోసారి బంగారం ధరలు రికార్డు గరిష్ఠాలను చేరాయి. అమెరికా ప్రభుత్వం భారత దిగుమతులపై 25 శాతం అదనపు సుంకాన్ని ప్రకటించిన తర్వాత పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడులపై ఆసక్తి చూపడంతో అంతర్జాతీయంగా పసిడికి గిరాకీ ఊపందుకుంది. ఈ క్రమంలోనే దేశీయంగా కూడా గురువారం ధరలు రూ.3,600 పెరిగి రికార్డు స్థాయిలో రూ.1,02,620కి చేరుకున్నాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పసిడి పది గ్రాములు రూ. 1,02,620(అన్ని పన్నులు కలిపి) జీవితకాల గరిష్ఠ స్థాయికి చేరుకుంది. హైదరాబాద్ మార్కెట్లోనూ దాదాపు ఇంతే ఉంది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం రూ. 94,000కు చేరుకుంది. వెండి ధరలు సైతం కిలో రూ. 1,500 పెరిగి రూ. 1,14,000కి చేరుకున్నాయి(అన్ని పన్నులు కలిపి). దీనికి ప్రధానంగా ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతలే కారణమని పరిశీలకులు చెబుతున్నారు. ముఖ్యంగా భారత్‌పై అమెరికా అదనపు సుంకాన్ని ప్రకటించడంతో రెండు దేశాల మధ్య పరిస్థితులు మరింత ముదిరాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ అన్నారు. చిప్ దిగుమతులపైనా 100 శాతం సుంకాలు ఉంటాయని ట్రంప్ బెదిరించడంతో బంగారానికి గిరాకీ ఒక్కసారిగా పెరిగింది. వీటికి తోడు అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోత, డాలర్ విలువ క్షీణత వంటి అంశాలు కూడా దోహదపడ్డాయి. ఫలితంగా గ్లోబల్ మార్కెట్లలో ఔన్స్ బంగారం 3,379.15 డాలర్లకు చేరుకుంది.

## 4,600 ఉద్యోగులను తొలగించిన పేటీఎం




ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 4,600 మంది ఉద్యోగులను తొలగించినట్టు ప్రకటించింది. గురువారం కంపెనీ విడుదల చేసిన తన వార్షిక నివేదిక ప్రకారం, 2023-24లో కంపెనీలో మొత్తం 43,960 మంది ఉద్యోగులు ఉన్నాయని, 2024-25 నాటికి ఇది 39,368కి తగ్గించినట్టు పేర్కొంది.సంస్థను మరింత లాభదాయకంగా, చురుగ్గా కార్యకలాపాలు నిర్వహించే వ్యూహాత్మక ప్రయత్నంలో భాగంగా ఉద్యోగుల సంఖ్యను తగ్గించినట్టు కంపెనీ వివరణ ఇచ్చింది. సిబ్బంది తగ్గించే ఈ నిర్ణయం కారణంగా కంపెనీ రూ. 651 కోట్ల వరకు ఖర్చులను తగ్గించేందుకు వీలైంది. ఈ అంశంపై పేటీఎం వ్యవస్థాపకుడు, సీఈఓ విజయ్ శేఖర్ శర్మ మాట్లాడుతూ. పెట్టుబడుల ఉపసంహరణ, వ్యాపారాల తగ్గింపు వంటి కఠిన నిర్ణయాల వల్లనే ఉద్యోగుల సంఖ్యను తగ్గించాం. కంపెనీ ఖర్చులను తగ్గించుకుంటూనే, కొత్త అవకాశాల్లో పెట్టుబడుల కోసం కృషి చేస్తున్నట్టు వాటాదారులకు రాసిన లేఖలో పేర్కొన్నారు. మొత్తం ఉద్యోగల సంఖ్యను తగ్గించినప్పటికీ, పేటీఎం తన నెట్‌వర్క్‌ను విస్తరించడానికి ఇప్పటికీ తన సేల్స్ విభాగంలో పెట్టుబడులను కొనసాగిస్తోందని శర్మ వెల్లడించారు.

## స్పోర్ట్స్

# ఐదింటిలో ఒక్కటే భేష్.. ఆ నాలుగు అంతంత మాత్రమేనట!




ఈమధ్యే ముగిసిన అండరన్స్ - టెండూల్కర్ ట్రోఫీలో వికెట్ బ్యాటర్లకే అనుకూలించడం గమనించాం. 'బజ్ బాల్' ఆటకు తగ్గట్టు బ్యాటర్లకు ఉపకరించే పిచ్‌లు రూపొందించడం చూసి క్యూరేటర్స్‌పై మండిపడ్డారు మాజీ ఆటగాళ్లు. తాజాగా అంతర్జాతీయ క్రికెట్ మండలి సైతం ఐదు టెస్టులు జరిగిన పిచ్‌లకు రేటింగ్స్ ఇచ్చింది. ఇందులో ఒకే ఒకటి బాగుందని తెలిపింది. భారత్, ఇంగ్లండ్ జట్లు తొలి టెస్టు ఆడిన లీడ్స్ వికెట్ మాత్రమే 'చాలా బెస్ట్' అని ఐసీసీ వెల్లడించింది. మిగతా నాలుగు పిచ్‌లు పర్లేదని రేటింగ్స్ ఇచ్చింది. అండర్సన్ %-% టెండూల్కర్ ట్రోఫీకి వేదికైన ఐదు పిచ్‌లకు శుక్రవారం ఐసీసీ రేటింగ్స్ ప్రకటించింది. లీడ్స్‌లోని హెడింగ్లేలో జరిగిన తొలి టెస్టు వికెట్ చాలా బాగుందని, ఔట్ ఫీల్డ్ కూడా చక్కగా ఉందని ఐసీసీ తెలిపింది. బర్మింగ్‌హమ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ పిచ్ సంతృప్తికరంగానే ఉందని, ఔట్‌ఫీల్డ్ చాలా బెటర్‌గా ఉందని చెప్పింది. లార్డ్స్ పిచ్ సంతృప్తికరంగానే ఉందని చెప్పిన ఐసీసీ ఔట్‌ఫీల్డ్‌కు 'వెరీ గుడ్' రేటింగ్ ఇచ్చింది. మాంచెస్టర్ పిచ్‌కు కూడా పర్లేదని.. ఔట్‌ఫీల్డ్ కూడా బాగుందని తెలిపింది ఐసీసీ. చివరిదైన ఓవల్ వికెట్‌కు మాత్రం ఐసీసీ ఇంకా రేటింగ్స్ ఇవ్వాల్సి ఉంది.

### ఆరు నుంచి నాలుగుకు

ఐసీసీ 2023 వరకూ పిచ్‌లకు ఆరు విధాల రేటింగ్స్ ఇచ్చేది. 'చాలా బాగుంది', 'బాగుంది', 'సాధారణం', 'సాధారణం కంటే తక్కువ', 'అధ్వానం', 'అసలెంత మాత్రం పనికిరాదు'.. అని రేటింగ్స్ ఇస్తూ ఉండేది. అయితే.. రెండేళ్ల నుంచి 'చాలా బాగుంది', 'సంతృప్తికరంగా ఉంది', 'సంతృప్తికరంగా లేదు', 'ఆటకు పనికి రాదు' అని నాలుగు రకాల రేటింగ్స్‌ను ప్రకటిస్తోంది.

### 2-2తో సిరీస్ సమం

బ్యాటింగ్ ఫ్రెండ్లీ పిచ్‌లు రూపొందించడం ఇంగ్లండ్ బోర్డుకు పరిపాటి. భారత జట్టును కూడా ఇలానే దెబ్బతీయాలనుకున్నారు ఇంగ్లండ్ క్యూరేటర్లు. చివరిదైన ఓవల్ టెస్టుకు మాత్రం పచ్చికతో కూడిన బౌన్సీ పిచ్ రూపొందించారు. కానీ, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టీమిండియా సంచలన ఆటతో సిరీస్ సమం చేసింది. ఇంగ్లీష్ ఆటగాళ్లకు దీటుగా ఆడుతూ భారత క్రికెటర్లు సైతం శతకాల మోత మోగించారు. నిర్ణయాత్మక ఓవల్ టెస్టులో సిరాజ్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు, రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసి చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. దాంతో, తొలిసారి ఇరుదేశాల దిగ్గజాల పేరుతో నిర్వహించిన అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీని 2-2తో సిరీస్ పంచుకున్నాయి భారత్, ఇంగ్లండ్.

## పాక్‌తో వన్డే సిరీస్‌కు ముందు వెస్టిండీస్ జట్టుకు బిగ్ షాక్




స్వదేశంలో పాకిస్తాన్‌తో ఇవాల్టి నుంచి (ఆగస్ట్ 8) ప్రారంభం కాబోయే 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు ముందు వెస్టిండీస్ జట్టుకు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు కీలక పేసర్ మాథ్యూ ఫోర్డ్ నిన్న ట్రైనింగ్ సెషన్ సందర్భంగా గాయపడ్డాడు. అతని భుజం రీలొకేట్ అయినట్లు తెలుస్తుంది. దీంతో అతను సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఫోర్డ్‌కు ప్రత్యామ్నాయంగా విండీస్ క్రికెట్ బోర్డు 21 ఏళ్ల బౌలింగ్ ఆల్‌రౌండర్ జోహన్ లేన్‌కు పిలుపునిచ్చింది. లేన్ ఇటీవల వెస్టిండీస్-ఏ జట్టు తరఫున విశేషంగా రాణించాడు. లేన్ తన స్వల్ప దేశవాలీ కెరీర్‌లో 12 లిస్ట్-ఏ మ్యాచ్‌లు ఆడి 13 వికెట్లు తీశాడు. బ్యాటింగ్‌లో 17.71 సగటున 124 పరుగులు చేశాడు. లేన్ ఇప్పటివరకు ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడలేదు. వెస్టిండీస్‌కు 2027 వన్డే వరల్డ్‌కప్‌కు నేరుగా అర్హత సాధించాలంటే పాక్‌తో ఈ సిరీస్ చాలా కీలకం. ఈ సిరీస్‌లో గెలిస్తే ఆ జట్టు వరల్డ్‌కప్ డైరెక్ట్ క్వాలిఫికేషన్ అవకాశాలు మెరుగవుతాయి. ఈ సిరీస్‌కు ?ముందు విండీస్ పాక్‌కు టీ20 సిరీస్ కోల్పోయింది. 3 మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను పాక్ 2-1 తేడాతో గెలుచుకుంది. పాక్‌తో తొలి వన్డే భారతకాలమానం ప్రకారం ఇవాళ రాత్రి 11:30 గంటలకు ప్రారంభమవుతుంది. రెండో వన్డే ఆగస్ట్ 10, మూడో వన్డే ఆగస్ట్ 12న జరుగనున్నాయి. మూడు వన్డేలు ట్రినిడాడ్‌లోని బ్రియాన్ లారా స్టేడియంలో జరుగనున్నాయి.


**పాక్‌తో వన్డే సిరీస్‌కు అప్‌డేట్ చేసిన వెస్టిండీస్ జట్టు:**
షాయ్ హోప్ (కెప్టెన్), జ్యువెల్ ఆండ్రూ, జెడియా బ్లేడ్స్, కీసీ కార్టీ, రోస్టన్ చేజ్, జస్టిన్ గ్రీవ్స్, అమీర్ జాంగూ, షమర్ జోసెఫ్, బ్రాండన్ కింగ్, ఎవిన్ లూయిస్, గుడకేష్ మోటీ, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్, జేడెన్ సీల్స్, రొమారియో షెపర్డ్, జోహన్ లేన్ఖు

## తొక్కిసలాట ఎఫెక్ట్.. బెంగళూరులో వరల్డ్ కప్ మ్యాచ్‌లు లేనట్టేనా..!




ఈ ఏడాది మహిళల వన్డే వరల్డ్ కప్ మ్యాచ్‌లపై సందిగ్ధత నెలకొంది. భారత, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీ కోసం ఎంపిక చేసిన వాటిలో చిన్నస్వామి స్టేడియం ఉండడమే అందుకు కారణం. జూన్ 4 తొక్కిసలాట జరిగిన తర్వాత నుంచి ఇప్పటివరకూ ఈ మైదానంలో క్రికెట్ ఊసే లేదు. పదకొండు మంది అభిమానుల మృతికి కారణమైనందుకు కర్నాటక క్రికెట్ సంఘానికి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (%చీూజ%) ఇవ్వడానికి పోలీసులు నిరాకరిస్తున్నారు. దాంతో, ఆగస్టు 11 నుంచి జరగాల్సిన మహారాజా టీ20 టోర్నీ సైతం చిన్నస్వామి నుంచి మైసూర్‌కు తరలిపోయింది. ఈ పరిస్థితుల్లో బెంగళూరులో కాకుండా ఇతర నగరాల్లో వరల్డ్ కప్ మ్యాచ్‌లు జరపాలనే ఉద్దేశంతో ఉన్నాయి ఐసీసీ, బీసీసీఐ. మహిళల వన్డే వరల్డ్ కప్ పదమూడో సీజన్ సెప్టెంబర్ 30న మొదలు కానుంది. దాదాపు 12 ఏళ్ల తర్వాత మహిళల వరల్డ్ కప్ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. కాబట్టి అయితే.. సింహభాగం మ్యాచ్‌లు ఇండియాలోనే జరిపేలా షెడ్యూల్ విడుదల చేసింది ఐసీసీ. ఇండియాలోని నాలుగు స్టేడియాల్లో.. లంకలోని ఒక స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణకు ఆమోదం తెలిపింది. ఈసారి టైటిల్ కోసం ఎనిమిది జట్లు పోటీ పడుతున్నాయి. భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు 'నువ్వానేనా' అన్నట్టు తలపడనున్నాయి. సెప్టెంబర్ 30న జరుగబోయే ఆరంభ పోరులో బంగ్లాదేశ్‌తో భారత జట్టు తలపడనుంది. తొలి సెమీ ఫైనల్ అక్టోబర్ 29న గువాహటి లేదా కొలంబోలో, రెండో సెమీస్ అక్టోబర్ 30న బెంగళూరులో జరగాలి. కానీ, ఎన్‌ఓసీ వస్తే తప్ప చిన్నస్వామిలో మ్యాచ్‌లు జరగడం అసాధ్యం. దాంతో.. రెండో సెమీఫైనల్ వేదిక మారే అవకాశముంది. రెండు రోజుల విరామం అనంతరం నవంబర్ 2 న విజేత ఎవరో తేలిపోనుంది. ఐసీసీ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. చిన్నస్వామి స్టేడియం(బెంగళూరు)/ వేదిక మారే అవకాశముంది. ఏసీఏ స్టేడియం(గువాహటి), హోల్కర్ మైదానం(ఇండోర్), ఏసీఏ-వీడీసీఏ స్టేడియం(విశాఖపట్టణం)లో, కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియం మెగా టోర్నీ మ్యాచ్‌లకు వేదిక కానుంది. 2022లో విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా అడుగుపెట్టనుంది.

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com



## ఆ టీమ్‌కు రామ్ చరణ్ స్పెషల్ విషెస్.. వైరలవుతోన్న పెద్ది షాట్!

ఏపీలో క్రికెట్ క్రీడా సమరానికి అంతా సిద్ధమైంది. ఇవాళ్టి నుంచి ఏపీఎల్ టోర్నీ ప్రారంభం కానుంది. ఆంధ్ర ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ నేటి నుంచే క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించనుంది. ఈ సందర్భంగా మెగా హీరో ఆ టీమ్‌కు ప్రత్యేకంగా విషెస్ తెలిపారు. విజయవాడ సన్ షైనర్స్ టీమ్‌కు అల్ ది బెస్ట్ చెప్పారు. దీంతో పాటు పెద్ది మూవీలోని క్రికెట్ షాట్‌ను రీ క్రియేట్ చేసిన వీడియోను పంచుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. మైత్రి మూవీ మేకర్స్ యాజమాన్యంలో విజయవాడ సన్ షైనర్స్ టీమ్ లీగ్‌లో పాల్గొంటొంది. ఈ సీజన్‌లో మొత్తం ఏడు జట్లు ఆడనున్నాయి. మెగా హీరో రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో నటిస్తున్నారు. వీరిద్దరి కాంబోలో వస్తోన్న చిత్రానికి పెద్ది అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. రూరల్ క్రికెట్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమాను సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్ పతాకంపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాగా.. ఈ ఏడాది ఏప్రిల్లో పెద్ది మూవీ గ్లింప్స్ విడుదల చేశారు. శ్రీరామనవమి సందర్భంగా విడుదల చేయగా.. రామ్ చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. క్రికెట్‌లో డిఫరెంట్ షాట్‌ను అభిమానులకు పరిచయం చేశారు. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు.






## నాగశౌర్య సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ విడుదల

నాగశౌర్య హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'బ్యాడ్ బాయ్ కార్తిక్' నుంచి మొదటి సాంగ్ తాజాగా విడుదలైంది. ఇందులో హీరోయిన్‌గా 'విధి యాదవ్' కనిపించనుంది. దర్శకులు గౌతమ్ వాసుదేవ్ మీనన్, వైవీఎస్ చౌదరి, శ్రీను వైట్ల వద్ద దర్శకత్వం విభాగంలో పని చేసిన రామ్ దేశిన (రమేష్) ఈ చిత్రం ద్వారా దర్శకునిగా పరిచయమవుతున్నారు. పలు విజయవంతమైన చిత్రాలకు సహ రచయితగా చేసిన రామ్ దేశిన అద్భుతమైన కథతో యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీతో రానున్నారు. శ్రీ వైష్ణవి ఫిల్మ్స్‌పై శ్రీనివాసరావు చింతలపూడి ఈ సినిమా నిర్మిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్, సాయికుమార్, సముద్ర ఖని, మైమ్ గోపి తదితరులు ఇందులో నటిస్తున్నారు. తాజాగా విడుదలైన 'నా మావ పిల్లనిత్తానన్నాడే..' పాటను కాసర్ల శ్యామ్ రచించగా.. హరిప్రియ, కారుణ్య ఆలపించారు. హారిస్ జైరాజ్ సంగీతం అందించారు.

## ఓటీటీలోకి 'కొత్తపల్లిలో ఒకప్పుడు'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' లాంటి చిత్రాలతో సూపర్ హిట్‌లను అందుకున్న నిర్మాత ప్రవీణ పరుచూరి మెగాఫోన్ పట్టి దర్శకురాలిగా తెరకెక్కించిన చిత్రం 'కొత్తపల్లిలో ఒకప్పుడు' దగ్గుబాటి రానా ఈ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించగా.. పరచూరి విజయ్ ప్రవీణ ఆర్ట్స్ బ్యానర్‌పై గోపాలకృష్ణ పరుచూరి %ఽ% ప్రవీణ పరుచూరి నిర్మించారు. ఈ సినిమాతో మనోజ్ చంద్ర, మోనిక టి, ఉషా బోనెలను వంటి నూతన నటీనటులు వెండితెరకి పరిచయం అవ్వగా.. ఈ చిత్రం జూలై 18న ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో నడిచింది. అయితే ఈ చిత్రం తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక 'ఆహా' లో ఈ సినిమా ఆగష్టు 22 నుంచి విడుదల కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అది 1997 నాటి కొత్తపల్లి అనే మారుమూల గ్రామం కథ. ఊరి ప్రజలకు అప్పులిచ్చి, వడ్డీలతో పీడించేవాడు అప్పన్న (రవీంద్ర విజయ్). అతని దగ్గరే పనిచేసే రామకృష్ణ (మనోజ్ చంద్ర), ఆ ఊరి జమీందార్ రెడ్డి (బెనర్జీ) మనవరాలు సావిత్రి (మౌనిక)ని చిన్నతనం నుంచే ప్రేమిస్తాడు. అయితే, తన ప్రేమను ఆమెకు చెప్పే క్రమంలో అతనికి మరో అమ్మాయితో బలవంతంగా పెళ్లి ఫిక్స్ అవుతుంది. మరోవైపు, అప్పన్న ఆకస్మిక మరణం తర్వాత ఆ ఊరిలో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయి? రామకృష్ణ సావిత్రిని పెళ్లి చేసుకోవడానికి ఎలాంటి సవాళ్లను ఎదుర్కొన్నాడు? అప్పన్న పట్ల ఆ ఊరి జనానికి ఉన్న భయం అపారమైన భక్తిగా ఎలా మారింది? అప్పన్నకు, రెడ్డికి మధ్య ఉన్న వైరం ఏమిటి? అసలు చివరికి రామకృష్ణ ఎవరిని పెళ్లి చేసుకున్నాడు? వంటి ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



## 41 ఏళ్ల వయసులో ఇరగదీస్తోన్న హీరోయిన్

ఇప్పుడు ఓటీటీలో సత్తా చాటుతుంది ఓ 41 ఏళ్ల హీరోయిన్. థియేటర్లలో కాకుండా ఆమె నటించిన చిత్రాలు, వెబ్ సిరీస్ మొత్తం సూపర్ హిట్టయ్యాయి. ఇప్పుడు అందం, అభినయంతో ఓటీటీ ప్రపంచంలో తనకంటూ ఓ పేరు సంపాదించుకుంది. సేక్రెడ్ గేమ్స్, పార్చ్, క్రిమినల్ జస్టిస్ వంటి షోలతో ఆమె రికార్డ్స్ బద్దలుకొట్టింది. విభిన్నమైన కంటెంట్.. వైవిధ్యమైన పాత్రలతో నటిగా ప్రశంసలు అందుకుంటుంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ఆ హీరోయిన్ పేరు సుర్వీన్ చావ్లా. ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్ వీడియోలో రాబోతున్న అంధేరా చిత్రంలో కనిపించనుంది. ఈ మూవీ ఆగస్ట్ 14 నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్ కానుంది. రాఘవ్ దర్ దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో ప్రియా బాపట్, కరణవీర్ మల్హోత్రా , ప్రజక్తా కోలి ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో సుర్వీన్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. అంతకు ముందు నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ అయిన మాండ్లా మర్డర్స్ సిరీస్ లో అనన్య భరద్వాజ్ పాత్రలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. ఈ సంవత్సరం, క్రిమినల్ జస్టిస్ సీజన్ 4 లో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంది. రానా నాయుడు సీజన్ 2 లోనూ నటించింది. గత కొన్ని సంవత్సరాలుగా ఆమె రంగ్‌బాజ్, సేక్రెడ్ గేమ్స్, పార్చ్ వంటి ఓటీటీ ప్రాజెక్టులలో కనిపించింది. ఇప్పుడు డిజిటల్ ప్రపంచంలో ఓటీటీలలో వచ్చే సినిమాలు, వెబ్ సిరీస్ లకు మరింత ఆదరణ లభిస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా సుర్వీన్ చావ్లా తన అందం, సహజమైన నటనతో కట్టిపడేస్తుంది. ఈ డిజిటల్ ప్రపంచంలో ఈ అమ్మడు తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది.



## నాని 'ద ప్యారడైజ్' ఫస్ట్ లుక్ చూశారా?

సినిమా సినిమాకు వైవిధ్యం చూపిస్తున్న నాని.. ఇప్పుడు మరోసారి క్రేజీ పాత్రతో రాబోతున్నాడు. 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతం నాని 'ద ప్యారడైజ్' మూవీ చేస్తున్నాడు. ఇదివరకే ఈ చిత్రం నుంచి గ్లింప్స్ రిలీజైంది. కాకపోతే నాని ఫేస్ రివీల్ చేయలేదు. ఇప్పుడు పూర్తిగా ముఖాన్ని చూపిస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. అలానే పాత్ర పేరుని కూడా బయటపెట్టారు. ఫుల్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న 'ప్యారడైజ్'లో నాని.. రెండు జడలతో కనిపించబోతున్నాడు. ఈ పాత్రకు జడల్ అనే పేరు ఫిక్స్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. వారం పది రోజుల క్రితమే దీన్ని సోషల్ మీడియాలో పంచుకోవాలనుకున్నారు. కానీ 'కింగ్డమ్' రిలీజ్, తర్వాత సినీ కార్మికుల సమ్మె కారణంగా వాయిదా పడింది. ఇప్పుడు ఎ?ట్టకేలకు షేర్ చేశారు. ఇందులో నాని సరసన కాయదు లోహార్ హీరోయిన్ అని రూమర్స్ వస్తున్నాయి. దీనిపై క్లారిటీ రావాల్సి ఉంది. అలానే హిందీ నటుడు రాఘవ్ జుయెల్ విలన్ కాగా.. మోహన్ బాబు, బాబు మోహన్ ప్రతినాయక పాత్రల్లో కనిపించబోతున్నారని టాక్. అనిరుధ్ సంగీతమందిస్తున్నాడు. ఇప్పటికే గ్లింప్స్ కోసం ఇచ్చిన మ్యూజిక్ ఎంత వైరల్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వచ్చే ఏడాది మార్చి 26న మూవీ పాన్ ఇండియా వైడ్ థియేటర్లలోకి రానుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com